/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..


కరీంనగర్
బుధవారం
01-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 273
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, బుధవారం, తిథి. చవితి సా.09.19 వరకు, నక్షత్రం: మృగశిర, ఉ:03.58 వరకు, వర్జ్యం: మ.01.28-03.10 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.36-12.22 వరకు, రాహుకాలం: ఉ.11.59-01.25 వరకు


పటేల్‌ను స్ఫూర్తిగా ..

## ప్రతి లక్ష్యాన్ని సాధించాలి



బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు..
భవిష్యత్తు ప్రమాదాలు చూడలేరు: ప్రధాని మోదీ

వివరాలు.. 2లో

# ఎందుకింత అన్యాయం

వాళ్లకు ఎమోషన్స్ లేవా? ప్రేమలు లేవా? : సీఎం



నేను చెప్పేమాటలను దళితబిడ్డలు, దళిత మేధావులు ఆలోచన చేయాలి

ఇంకెన్ని యుగాలు అలా ఉండాలి

సాగర్ ఆయకట్టుకు శాశ్వత పరిష్కారం

నీటి సమస్యలు తొలగించే చర్యలకు శ్రీకారం

తెలంగాణ ఇస్తామని నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ కాదా?

ఓట్లు కావాలి కానీ తెలంగాణ ప్రజల బాగోగులు వద్దా?

పార్టీల వైఖరిపై ప్రజలు చర్చ జరపాలి : సీఎం కేసీఆర్

**నల్లగొండ, అక్టోబర్ 31 (మనం న్యూస్):**

ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న వారిని గెలిపించి ప్రోత్సహించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'నేను చెప్పేమాటలను దళితబిడ్డలు, దళిత మేధావులు ఆలోచన చేయాలి. యుగయుగాలు, తరతరాలుగా దళితజాతి అణచివేతకు గురవుతున్నది. ఇంకెన్ని యుగాలు అలా ఉండాలి. ఎందుకు ఉండాలి. వాళ్లు మనతోటి మనుషులు కారా? గౌరవంగా బతకాలని కోరికలు లేవా? వాళ్లకు ఎమోషన్స్ లేవా? ప్రేమలు లేవా? ఎందుకింత అన్యాయం. ఆ జాతికి జరగాలి ? కాంగ్రెస్ స్వతంత్రం వచ్చిన నాడే వెనుకబడ్డ జాతులు ఏవీ.. మూడునాలుగు నిమన్న కులాలేవి అని గుర్తించి.. వారి కోసం స్పెషల్ గ్రోత్ ఇంజిన్ పెట్టి ప్రత్యేక అభివృద్ధి చేసే కార్యక్రమాలు పెట్టి ఉంటే.. వాళ్ల దరిద్రం తీరకపోవునా? దేశంలో ఏ నాయకుడు చేయలేదు. ఏ ప్రభుత్వం చేయలేదు. దళిత బంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్. ఎవడూ చేయలేదు. ఒకటే రోజు చేయకపోవచ్చు.. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంత లేకపోవచ్చు. కానీ ఆ నినాదం వస్తే.. వారిలో ఆత్మవిశ్వాసం రావాలి.. దఫాల వారీగా అయినా సరేనని కంకణం కొట్టుకొని ఇంటికి రూ.10లక్షలు ఇచ్చేలా దళితబంధు కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. దళిత సమాజం ఆలోచన చేయాలి. ఇలా చేసే వారిని ప్రోత్సహించాలి.. గెలిపించాలి' అని

..మిగతా 2లో



## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు

తెలంగాణ కాంగ్రెస్‌లో డజన్‌మంది సీఎం పదవికి పోటీ

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించాలి : సీఎం

వివరాలు.. 2లో



# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది



ఇందిరమ్మ రాజ్యం రావాలి

దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం

కాంగ్రెస్ హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటే


బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రజల సొమ్ము దోపిడీ చేశాయి

కౌలు రైతులకూ రైతు భరోసా ఇస్తాం

కొల్లాపూర్ బహిరంగ సభలో రాహుల్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనం న్యూస్):** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. రెండో విడత ప్రచారంలో భాగంగా రెండు రోజుల నుంచి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటించారు. ఇవాళ...

..మిగతా 2లో



# హ్యాకింగ్ కలకలం

ఆ హ్యాక్ అలర్ట్..
నకిలీది కావొచ్చు

విపక్షాల ఆరోపణలపై యాపిల్ స్పష్టత

యాపిల్ సంస్థ నుంచి ప్రతిపక్ష ఎంపీలకు అలర్ట్

కేంద్రం హ్యాక్ చేస్తోందని ప్రతిపక్షాల ధ్వజం

ప్రతిపక్షాల హ్యాకింగ్ ఆరోపణలపై స్పందించిన కేంద్రం


దర్యాప్తునకు ఆదేశించిన కేంద్రం

వివరాలు.. 2లో

## ట్యాపింగ్‌పై మాకేం భయం లేదు..

కావాలంటే నా ఫోన్ ఇస్తా

రాహుల్ గాంధీ




మంచిమాట

ఎవరి ధనం కోసమో ,
ఎవరి బంధం కోసమో
మనం పాకులాడే
అవసరంలేదు.
మన మాట మన గుణం
బాగుంటే అవే మన
దగ్గరకు వస్తాయి.!

శుభోదయం


# ప్రతిపక్షాల ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయ్



పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే చీకటి రోజుల్లోకి వెళ్తాం

మనిషి పుట్టుక నుంచి చచ్చేదాకా కేసీఆర్ పథకాలు

కొడంగల్లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..?

రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం

**కామారెడ్డి, అక్టోబర్ 31 (మనం న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేస్తానంటున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తెలంగాణ ఐటీ, పరిశ్రమల

..మిగతా 2లో

# మా ఆరు గ్యారెంటీలే.. మా అభ్యర్థులు

మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు

ఇంట్లో నలుగురు ఉంటే నాలుగు పదవులు ఇచ్చావు.. ఈ సారి వస్తే మీ మనవడికి కూడా పదవులు ఇచ్చుకోవడానికా..?

పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి



**కొల్లాపూర్,అక్టోబర్ 31 (మనం న్యూస్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈ సభకు ప్రియాంక గాంధీ రావాల్సిందని.. కానీ, ఆమె ఆరోగ్యం బాగా లేకపోవడంతో రాలేకపోయారని చెప్పారు. మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. నీ ఇంట్లో నలుగురు ఉంటే నాలుగు పదవులు ఇచ్చావు.. మూడో సారి వస్తే వాళ్ళ ఇంట్లో మనవడు.. కూడా పదవులు ఇచ్చు

..మిగతా 2లో

## మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు

పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు



**జాల్నా, అక్టోబర్ 31 :** మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొంత కాలంగా మహారాష్ట్రలో

..మిగతా 2లో



7

## నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

ఏర్పాట్లు పూర్తి : ఎమ్మెల్యే సండ్ర

## బీఆర్ఎస్‌లో చేరిన కొత్త జైపాల్ రెడ్డి, ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు



3

## 15 ఏళ్లూ జనంలోనే ఉన్నా..

ప్రతి ఇంటికీ సంక్షేమం అందించా..

విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి

పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూ సేకరణ

పని చేసే ప్రభుత్వాన్ని, అందుబాటులో ఉండే ఎంఎల్ఏను గెలిపించండి

సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య



వివరాలు.. 7లో




## పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి లక్ష్యాన్ని సాధించాలి

కేవడియా, అక్టోబర్ 31 : రానున్న 25 ఏళ్ల భారత్‌కు అత్యంత ముఖ్యమైన కాలమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఈ దేశాన్ని సుసంపన్నదేశంగా మార్చాలని పేర్కొన్నారు. మంగళవారం గుజరాత్‌లోని కేవడియాలో పటేల్ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దే శించి మాట్లాడుతూ.. విపక్షాలపై విమర్శలు గుప్పించారు. 'బుజ్జగిం పు రాజకీయాలు చేసేవారు భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను చూడ లేరు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారికి అండగా నిలబడేందుకూ వెనకాడరు. కొంతమంది రాజకీయ నేతలకు సానుకూల అంశాలు కనిపించవు. వారు దేశ ఐక్యత కంటే సొంత లక్ష్యాలకే ప్రాధాన్యం ఇస్తారు' అని విపక్షపార్టీలపై మోదీ మండిపడ్డారు. అలాగే త్వరలో జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 2024 సార్వత్రిక ఎన్ని కల గురించి ప్రస్తావిస్తూ.. అలాంటి నేతలు దేశాన్ని విభజించడం ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటారని దుయ్యబట్టారు. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని, అందు కోసం పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 370రద్దు గురించి ప్రస్తావి స్తూ.. కశ్మీర్, దేశం మధ్య అడ్డుగా ఉన్న ఆర్టికల్ 370 గోడ కూలి పోయిందని, ఈ విషయంలో సర్దార్ ఎక్కడున్నా సంతోషిస్తారన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని గుజరాత్‌లో భారీ స్థాయిలో యూనిటీ డే పరేడ్‌ను నిర్వహించారు. సీఆర్పీఎఫ్ మహిళా సిబ్బంది చేసిన విన్యాసాలను వీక్షించారు. ఈ సందర్భంగా వారి ధైర్యసాహ సాలను మోదీ అభినందించారు.

## హ్యాకింగ్ కలకలం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 : దేశవ్యాప్తంగా పలువురు విపక్ష ఎంపీల ఐఫోన్లకు మంగళవారం హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడం తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే హ్యాకర్లు మీ ఫోన్ హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని ఆ సందేశం రావడంతో.. కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ఇది కాస్తా వివాదాస్పదం కావడంతో ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ స్పందించింది. అలాంటి హ్యాకింగ్ ప్రయత్నం ఏమీ జరగలేదని తెలిపింది. ఇలాంటి నోటిఫికేషన్లు ఒక్కోసారి నకిలీ అలర్టు కూడా కావొచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ అలర్ట్ నోటిఫికేషన్లను నిర్దిష్టంగా అధికారికంగా పనిచేసే హ్యాకర్ల పనిగా ఆపాదించలేం. హ్యాకింగ్ చేసేందుకు వారు అధునాతన పద్ధతులను అవలంబిస్తారు.దీనికి అవసరమైన నిధులు, టెక్నాలజీ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. వారి హ్యాకింగ్ దాడులు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఇలాంటి దాడులను గుర్తించడం అనేది నిఘా సంకేతాలపై ఆధారపడి ఉంటుంది. యాపిల్ ఫోన్లకు వచ్చే అలర్ట్ నోటిఫికేషన్లు ఒక్కోసారి నకిలీ హెచ్చరికలు అయి కూడా ఉండొచ్చు. లేదా కొన్ని దాడులను గుర్తించలేం కూడా..!'' అని యాపిల్ తమ ప్రకటనలో వెల్లడించింది.

అయితే, విపక్ష ఎంపీలకు నేడు ఆ హ్యాక్ అలర్ట్ మెసేజ్లు ఎందుకు వచ్చాయన్నది చెప్పేందుకు యాపిల్ నిరాకరించింది. ఈ అలర్ట్ నోటిఫికేషన్ జారీ చేయడానికి గల కారణాలను మాత్రం మేం వెల్లడించలేం. ఎందుకంటే.. దాన్ని బయటపెడితే హ్యాకర్లు భవిష్యత్తులో మా నిఘా నుంచి తప్పించుకునే అవకాశముంది అని యాపిల్ స్పష్టం చేసింది.

కాంగ్రెస్ నేతలు శశిథరూర్, పవన్ ఖేడా, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా సహా పలువురు విపక్ష పార్టీల నేతల ఐఫోన్లకు మంగళవారం ఈ అలర్ట్ మెసేజ్ వచ్చింది. దీంతో వారు ఆ స్క్రీన్షాట్లను సోషల్మీడియాలో షేర్ చేస్తూ.. కేంద్రం తమ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. అయితే, భారత్‌లోనే గాక.. ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో పలువురు ఐఫోన్ యూజర్లకు ఈ అలర్ట్ నోటిఫికేషన్లు వచ్చినట్లు యాపిల్ వర్గాలు వెల్లడించాయి.

**దర్యాప్తు చేస్తున్నాం: కేంద్రం**

కాగా.. ఈ పరిణామాలపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ విపక్షాల ఆరోపణలు కొట్టిపారేశారు. ''ఈ అలర్ట్ నోటిఫికేషన్లు భారత్లో మాత్రమే గాక, 150 దేశాల్లోని యూజర్లకు వచ్చినట్లు యాపిల్ వర్గాలు స్పష్టం చేశాయి. ఒక్కోసారి నకిలీ అలర్టు కూడా వస్తుంటాయని ఆ సంస్థ పేర్కొంది. అయితే దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించాం. ఈ మెసేజ్‌లు వచ్చినవారు దర్యాప్తునకు సహకరించాలని కోరుతున్నాం అని కేంద్రమంత్రి తెలిపారు.

## ట్యాపింగ్‌పై మాకేం భయం లేదు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 : అదానీ వ్యవహారాన్ని తెరపైకి తీసుకురాగానే.. దర్యాప్తు సంస్థలను, నిఘా కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దించినట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన కార్యాలయ సిబ్బంది సహా పలువురు ప్రతిపక్ష నేతల ఐఫోన్లకు హ్యాకింగ్కు సంబంధించిన హెచ్చరికలు రావడంపై ఆయన ఈ మేరకు స్పందించారు. 'మాకేం భయం లేదు. మీరు ఎన్ని ఫోన్లు ట్యాపింగ్ చేయాలనుకుంటే అన్ని చేయండి. ఫర్వాలేదు. కావాలంటే నా ఫోన్ కూడా ఇస్తాను' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారంలో భాజపా ప్రభుత్వం తప్పుదోవ పట్టించే రాజకీయాలకు పాల్పడుతోందని రాహుల్ విమర్శించారు. దేశంలో అదానీదే అధిపత్యమని, ఆ తర్వాతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాలని పేర్కొన్నారు. అధికారం మరొకరి చేతుల్లో ఉందని వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారాన్ని లేవనెత్తగానే తమపై నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

**ప్రతిపక్షాలవి నిరాధార ఆరోపణలు: బీజేపీ**

ఐఫోన్ హ్యాకింగ్ అలర్ట్‌పై ప్రతిపక్షాల ఆరోపణలను భాజపా ఖండించింది. ప్రభుత్వంపై నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పార్టీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేసే బదులు ఈ వ్యవహారాన్ని యాపిల్ సంస్థ దృష్టికి తీసుకెళ్లాలని, కేసులు దాఖలు చేయాలని సూచించారు. ప్రతిపక్ష నేతల ఆరోపణలపై యాపిల్ సంస్థ స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. గతంలో పెగాసస్ వ్యవహారంపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ముందు రాహుల్ గాంధీ తన ఐఫోన్ను డిపాజిట్ చేయడానికి నిరాకరించారన్న అంశాన్ని గుర్తుచేశారు.

# ఎందుకింత అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. 'ఒరవడిలోపడి కొట్టుకు పోవద్దు. గెలిపిస్తే ఇంకా చేయాలని అనిపిస్తుంది. గతంలో బ్యాంకుల్లో అప్పులుంటే.. బ్యాంకుల వాళ్లు తలుపులు తీసుకొని పోతుండే. గవర్నమెంట్ కూడా వారికి సపోర్టు చేస్తుండే. కానీ రైతు పరిస్థితి మెరుగుపరచాలని ఎన్నడూ ఏ పార్టీ ప్రభుత్వం ఆలోచించలే. తెలంగాణ వచ్చాక తీవ్రమైన సమీక్ష జరిపి.. ఏ రంగం నుంచి పని మొదలు కావాలి? మన పునాది ఎక్కడ పడాలి ? గ్రామాలు, పల్లెలు ఎట్లా కళకళలాడాలి ? పచ్చదనం ఎట్లా ఉండాలని ఒక్కొక్క కార్యక్రమాలు నిర్ణయించాం. ఆడబిడ్డల గోస తీరాలని, దూప తీరాలని మిషన్ భగరీథ ద్వారా శుద్ధమైన మంచినీళ్లు తెచ్చుకున్నాం. కరెంటు బాధను శాశ్వతంగా దూరం చేసుకున్నాం. ఈ జిల్లాకు చెందిన కరెంటు మంత్రి జగదీశ్‌రెడ్డి, భాస్కర్‌రావు ముందుకువచ్చి దామరచర్లను చూపించడంతో రూ.30 వేలకోట్లతో అల్ట్రామెగా పవర్‌పాయింట్ రూపుదిద్దుకుంటున్నది. ఈసారి భాస్కర్‌రావును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిస్తే భాస్కర్‌రావు కోరిన కోర్కెలు నెరవేరుస్తా. అక్కడి నిరుద్యోగులకు పవర్ప్లాంట్లో ఉద్యోగాలు వచ్చేలా చేయిస్తా. మంచిపనులు కోసం తపించే.. మంచి నాయకుడు ఎప్పుడు ఉన్నా వారిని గెలిపించే ప్రయత్నం జరగాలి' అన్నారు.

**ప్రయాణం ఇలాగే కొనసాగితే మంచిది..**

'ఇవాళ సమస్యలన్నీ ఒకటి తర్వాత ఒకటి తీర్చుకుంటున్నాం. ముందుకెళ్తున్నాం. ఒక రాష్ట్రం, ఒక దేశం బాగుపడ్డదా? లేదా? అని తెలుసుకునేందుకు కొన్ని గీటురాళ్లు ఉంటాయ్. అంతర్జాతీయ ప్రామాణికతలు ఉంటాయి. ఏ రాష్ట్రం బాగుపడ్డదా లేదా? అని చూసేందుకు గీటురాయి ఆ రాష్ట్ర తలసరి ఆదాయం ఎంత ? తలసరి విద్యుత్ వినియోగం ఎంత? అని చూస్తారు. రాష్ట్రం ఏర్పడ్డనాడు తలసరి ఆదాయం లక్షలోపు ఉండే. మనస్థానంలో దేశంలో అప్పుడు 15వ స్థానంలో ఉండే.

70 సంవత్సరాల నుంచి మనకన్నా పెద్ద రాష్ట్రాలున్నాయి. కేవలం పది సంవత్సరాల చిన్న వయసున్న తెలంగాణ ఈ రోజు తలసరి ఆదాయంలో నెంబర్ వన్ అని గర్వంగా తెలుపుతున్నా. తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ స్థానంలో ఉంది. మంచినీళ్ల సరఫరాలో నెంబర్ వన్గా ఉన్నాం. సాగునీళ్ల బాధ తీరబోతున్నది. రాబోయే రెండేళ్లలో తీరిపోతుంది. పేదలు, నిరుపేదలు, రైతాంగాన్ని వెంబడేసుకొని కొనసాగుతున్న ముందుకెళ్తున్న ఈ ప్రయాణం ఇదేవిధంగా కొనసాగితే మంచిది. వేరేవాళ్లు వస్తే డిస్టబెన్స్ వస్తుంది. వాళ్ల వైఖరి, ఆలోచన సరళి మీకు తెలుసునన్నారు.

## ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి



హుజూర్‌నగర్, అక్టోబర్ 31 (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలు కావడం వల్లనే 1956లో స్వతంత్ర రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమై 58సంవత్సరాలు ఆంధ్ర పాలనలో అన్ని రంగాల్లో దోపిడి కాబడి గోసపడి తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు మంచి పనిచేసే వారిని గుర్తించి ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఆ పార్టీలో డజన్‌మంది ముఖ్యమంత్రి పదవి రేస్‌లో ఉన్నారని రైతుబంధు, ధరణిని ఎత్తివేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, బీసీ, దళితబంధు పథకాలు, రేషన్‌ద్వారా సన్న బియ్యం పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనపథకం, కంటి వెలుగు, రూ. 400లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరిన విధంగా పారిశ్రామిక కేంద్రం నిర్మాణం ఎన్ఎస్పీ కెనాల్ ఆధునికరణ పనులు, ఎత్తిపోతల పథకాలు, లిఫ్ట్ నిర్మాణాలు, చేపట్టి ప్రతి ఏకరాకు సాగు నీరు అందేందుకు సహకరిస్తానన్నారు. వరిసాగులో దేశంలోనే తెలంగాణరాష్ట్రంలో 2వ స్థానంలో ఉందని తెలంగాణ రైతుల కళలను సాకారం చేసిన ఘనత నాదే అన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ధరణి వ్యవస్థ ద్వారా రైతుల భూములకు రక్షణ కల్పించామన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్ రోజు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హమీని నెరవేర్చానని 4సంవత్సరాల పాలన కాలంలో రూ.4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. జనం మధ్యలో ఉన్న జనం కోసమే పనిచేశా ప్రజలు ఆశీర్వధించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూధనచారి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కాసోజు శంకరమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రియాంక గాంధీ పర్యటించాల్సి ఉండగా.. అనారోగ్య కారణాల తో చివరి నిమిషంలో కొల్లాపూర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీంతో మంగళవారం ఉమ్మడి మహమూబ్ నగర్‌లోని కాంగ్రెస్ కొల్లాపూర్‌లో నిర్వహించిన పాల మూరు ప్రజా భేరి సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ప్రజల తెలంగాణ దొరల తెలంగాణ మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. సీడబ్ల్యూసీ మీటింగ్ ఉండే.. దాన్ని వద్దనుకుని కొల్లాపూర్‌కి వచ్చానని, కేసీఆర్ కుటుంబం ఒక వైపు.. తెలంగాణ సమాజం.. యువత.. మహిళలు మరోవై పు ఉన్నారన్నారు. దొరల తెలంగాణలో ఏం జరుగుతుందో సమాజం చూస్తూనే ఉందని, కాళేశ్వరం ప్రా జెక్టు పేరుతో దగా చేసిందన్నారు రాహుల్ గాంధీ. కాళేశ్వరం కట్టించి ఏడాది కూడా కాలేదని, అప్పుడే కూలిపోయే పరిస్థితి వచ్చింది అంటే మనం అర్థం చేసుకోవచ్చునన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులు కట్టింది.. నాగార్జున సాగర్, సింగూర్, జూరాల కట్టింది కాంగ్రెస్సే.. మేము కట్టిన అన్ని ప్రాజెక్టులు చూడండి.. మరో వైపు కాళేశ్వరం చూడండి.. తెలం గాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే పోటీ.. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటై పని చేస్తున్నాయని రా హుల్ గాంధీ వెల్లడించారు. అంతేకాకుండా.. 'ఇక్కడి కి మా సోదరి రావాల్సి ఉండే. మా చెల్లి రాలేని పక్షం లో నేను వచ్చా. మీకు.. మాకు ఉన్న బంధం కుటుం బ బంధం అందుకే నేను వచ్చా. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దగా చేసింది. బీజేపీ.. బీఆర్ఎస్ కలిసి ప్రజల సొమ్ము లూటీ చేస్తున్నాయి. లక్ష కోట్లు.. కేసీఆర్ సొమ్ము దోచుకున్నాడు. రైతులు.. పేదలు.. సామాన్యుల నుండి మింగేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు భూములు ఇచ్చింది. కానీ కేసీఆర్ ప్రభుత్వం వెనక్కి లాక్కుంటుంది. ధరణి పేరుతో భూములు లాక్కుని కుట్ర జరుగుతోంది. తెలంగాణలో 20 లక్షల మందికి ధరణితో నష్టం. ధరణితో కేవలం కేసీఆర్ కుటుంబంకే లాభం జరిగింది. రెవెన్యూ.. లిక్కర్.. ఇసుక అమ్ముకునే శాఖ అన్నీ కేసీఆర్ కుటుంభం దగ్గరే ఉన్నాయి. తెలంగాణ పోరాటం దొరల తెలంగాణ కోసం కల కనలేదు. ప్రజల తెలంగాణ కోరుకుంది, తెలంగాణలో బీఆర్ఎస్.. కాంగ్రెస్ మధ్యనే పోటీ. బీజేపీ..బీఆర్ఎస్.. ఎంఐఎం ఒక్కటై పని చేస్తున్నాయి. లోక్ సభలో కేసీఆర్.. బీజేపీ కి మద్దతు ఇస్తోంది. జీఎస్టీ.. రైతు చట్టాలకు కూడా మద్దతు పలికింది. బీజేపీ.. ఎంఐఎంకి ఓటేస్తే బీఆర్ఎస్కి వేసినట్టే. ఇక్కడ బీఆర్ఎస్తో.. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీతో కొట్లాడుతున్నాం. ఇక్కడ బీఆర్ఎస్ని ఓడగొడతాం.



2024లో ఢిల్లీలో కూడా బీజేపీని నిలువరిస్తాం. తెలంగాణ లో అధికారం.. డబ్బులు.. మీడియా కేసీఆర్ వెంట ఉన్నాయి, ప్రజలు కాంగ్రెస్‌తో ఉన్నారు. ప్రజలు.. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి.. ప్రజల తెలంగాణ కోసం పని చేయండి. ఇవాళ ఇందిరా గాంధీ వర్ధంతి. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం. మా నానమ్మకి తెలంగాణ అండగా నిలబడింది. జీవితంలో చారిత్రాత్మక సత్యం మరిచిపోలేను. మీరు పోరాడితే.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును.. మేము అధికారంలోకి రాగానే ప్రజల జేబులోకి వచ్చేలా చేస్తాం.' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని ఆరోపిస్తున్నారు. అందులో వాస్తవం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కౌలు రైతులతో సహా అందరికీ రైతు భరోసా కింద రూ.15వేలు అందిస్తాం. ఉపాధి హామీ కూలీలకు కూడా రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటాం. ఢిల్లీలో ముఖ్యమైన సమావేశం ఉన్నా.. ప్రియాంక అనారోగ్యం దృష్ట్యా నేను ఈ పర్యటనకు వచ్చా. మనది రాజకీయ అనుబంధం కాదు.. కుటుంబ అనుబంధం. కొల్లాపూర్ సభకు తప్పక వస్తానని ప్రియాంక హామీ ఇచ్చారు. అందుకే, టికెట్ల విషయంలో ఢిల్లీలో సీఈసీ భేటీ ఉన్నా సభకు హాజరయ్యా. ఓవైపు సీఎం కుటుంబం.. మరోవైపు తెలంగాణ సమాజం.. నిరుద్యోగులు, మహిళలున్నారు. దొరల తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగింది. బీఆర్ఎస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రజల సొమ్ము దోపిడీ చేశాయి అని రాహుల్ గాంధీ ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు తదితరులు సభలో పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయ్

(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం సంధించారు. కొడంగల్లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..? అని మంత్రి ప్రశ్నించారు. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో ఏర్పాటు చేసిన రామారెడ్డి, మాచారెడ్డి మండలాల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో ప్రతిపక్షాల ఫ్యూస్లు ఎగిరిపోయాయి. కామారెడ్డి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది. రాష్ట్రం మొత్తం కామారెడ్డి వైపు చూస్తున్నది. గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. ఒక నాయకునికి కావల్సింది ప్రాంతం అభివృద్ధి, ప్రజల సంక్షేమం. రాష్ట్రంలోని 119 నియోజిక వర్గాల ప్రజలు కేసీఆర్ గారిని అభిమానిస్తున్నారు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం. ప్రభుత్వం వచ్చాక వచ్చే అరు నెలల్లో మద్దిమల్ల నుంచి మాచారెడ్డికి కాళేశ్వరం ద్వారా సాగునీరు తీసుకొస్తాం' అని అన్నారు. 'గిరిజన బిడ్డల పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ది. రాబోయే రోజుల్లో అర్హులందరి పోడు భూములకు పట్టాలు ఇస్తాం. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన నాయకుడు కేసీఆర్. కామారెడ్డి కోసం రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తరు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు వేస్తే తప్పు చేసిన వాళ్లం అవుతాం. సిమెంట్, సలకా ఇచ్చే నాయకులను నమ్మవద్దు. షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికే భయపడుతున్నడు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కామారెడ్డి నుండి పోటీ చేయాలి. కొడంగల్లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా' అని మంత్రి ప్రశ్నించారు.

'మాచారెడ్డి మండలం ఉద్యమాల గడ్డ. గత ప్రభుత్వాలు బాగా పని చేసి ఉంటే ఇప్పుడు ఇంత గోస ఉండేది కాదు. 11 దఫాలు 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు సాయం అందించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త. ఇప్పుడు 24 గంటల కరెంట్. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్ తెలంగాణకు వచ్చి తమ రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇస్తున్నమని అన్నడు. అది చూసి మన రైతులు ముక్కున వేలేసుకున్నరు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మళ్ళీ చీకటి రోజుల్లోకి వెళ్తాం. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలి' అని మంత్రి కేటీఆర్ సూచించారు. 'మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేల చొప్పున అర్హులైన ఆడబిడ్డలకు ఇస్తాం. కేసీఆర్ భీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తాం. ఇప్పుడు తెలంగాణలో 3.5 కోట్ల టన్నుల వరి ధాన్యం పండిచే స్థాయికి ఎదిగాం. దేశంలో వరి ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో ఉన్న మనం ఇప్పుడు మొదటి స్థానానికి చేరాం. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం ఇస్తాం. మన రాష్ట్రంలో మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకూ కేసీఆర్ పథకాలు ఉన్నాయి' అని మంత్రి చెప్పారు.

**హనుమంతుడి గుడిలేని ఊరు.. కేసీఆర్ పథకంరాని ఇల్లు లేదు**

'తెలంగాణలో హనుమంతుని గుడిలేని ఊరు లేదు. కేసీఆర్ పథకం లేని కుటుంబం లేదు. కార్యకర్తలే కథానాయకుల్లా మారి ప్రజలు ఓట్లు వేసే విధంగా ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడరాని భారీ మెజారిటీ కామారెడ్డి నుంచి రావాలే. 30 రోజులు కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయండి. కామారెడ్డిని సిరిసిల్ల కంటే ఎక్కువ చూసుకుంటా' అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, ఫుడ్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ తిర్మల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మా ఆరు గ్యారెంటీలే.. మా అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

కోవడానికా..? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. 'తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి ఈ సారి అధికారం ఇవ్వండి. నల్లమల బిడ్డగా అడుగుతున్న 14 సీట్లు గెలిపించండి. పాలమూరును పసిడి పంటల జిల్లాగా మార్చాలి అంటే మనవాడే కీలక పదవిలో ఉండాలి. ఇవాళ నన్ను కాంగ్రెస్ అధ్యక్షుడుగా.. అవకాశం ఇచ్చారు సోనియాగాంధీ. ఈ సారి.. 14 సీట్లు గెలిపించండి. మా ఆరు గ్యారెంటీ లే.. మా అభ్యర్థులు. కేసీఆర్‌కి బుద్ధి ఉందా. కాంగ్రెస్ వస్తే రైతు బంధు రాదు అని అనడానికి బుద్ధి ఉండాలి. రైతులకు 15 వేలు.. భూమి లేని వాళ్లకు 12 వేలు ఇస్తాను అని సోనియాగాంధీ చెప్పింది వినలేదా..? ఇందిరమ్మ ఇళ్ల ఇస్తాం.. దుబ్బాక లో వాళ్ళ అభ్యర్థి ని ఎవడో కత్తి తో పొడిచాడు. కేసీఆర్.. కాంగ్రెస్ మీద నెపం మోపుతున్నాడు. మేము కత్తులతో పొడిచే వాళ్ళమే అయితే..నువ్వు..ని కొడుకు..అల్లుడు తిరిగే వాళ్ళా..? దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన కుటుంబం మా పార్టీ. చిల్లర మల్లారా మాటలు మాట్లాడితే..చూస్తూ ఊరుకునేది లేదు' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌తో జరుగుతున్న ఉద్యమం ఇప్పుడు మహారాష్ట్రలో శరవేగంగా వ్యాపిస్తోంది. ఉద్యమానికి నేతత్వం వహిస్తున్న మనోజ్ జరంగే గత వారం రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. అలానే ఉద్యమంలో పాల్గొన్న యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే చాలంది యువత ప్రాణాలను కోల్పోయారు. కాగా సోమవారం నిరాహార దీక్ష చేస్తున్న మనోజ్ జరంగే ఆరోగ్యం క్షీణించింది. దీనితో ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి లోనైనా ఉద్యమకారులు ముఖ్యమంత్రి షిండేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జరంజే పరిస్థితిని చూసి ఉద్వేగానికి లోనైనా ఆందోళనకారులు ఆయన పరిస్థితిని సీఎం పట్టించుకోలేదని ఆరోపించారు. దీనితో ఉద్యమకారులు ఎమ్మెల్యేల నివాసాలకు, కార్యాలయాలకు , దుకాణాలకు నిప్పు పెడుతున్నారు. దీనితో మహారాష్ట్రలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధికారులు సెక్షన్ 144 విధించింది. అలానే ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. కాగా ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని దాదాపు 32 ఏళ్ల క్రితం మరాఠా రిజర్వేషన్‌పై తొలిసారి ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మత్తడి లేబర్ యూనియన్ నాయకుడు నాయకత్వం వహించారు. అయితే మనోజ్ జరంగే నేతత్వంలో ఈ ఉద్యమం మళ్ళీ మొదలయింది. ఈయన జాల్నాలో నిరాహార దీక్షకు కూర్చున్నారు. కాగా బీడ్ జిల్లాలో నిరసనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు దీనితో బీడ్ ఉద్యమానికి కేంద్రంగా మారింది.

## బీఆర్ఎస్ పాలనలో ఎంపీకే రక్షణ లేదు

**సామాన్యుల పరిస్థితి ఏంటి? : భట్టి విక్రమార్క**

హైదరాబాద్, అక్టోబర్ 31 (మనం న్యూస్): దుబ్బాక ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తికి సరైన భద్రత ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు అస్సలు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనల్లో ఎంపీకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? అని అడిగారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన నిందితుడిని పట్టుకున్న ప్రభుత్వం దాడి ఎందుకు చేశాడని విచారణ చేసి నిజా నిజాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి విపక్షాలపై దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ భట్టి విక్రమార్క మండిపడ్డారు. దర్యాప్తు సంస్థలు, పోలీసులను మీ దగ్గర పెట్టుకుని దాడికి నిరసనగా బంద్ కాల్ ఇస్తామని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉంది అని భట్టి విక్రమార్క అన్నారు. బంద్ కాల్ పిలుపు ఎవరిపైన ఇస్తున్నారు? బంద్ దేని కోసం? మీ పాలనపైన మీరే ఇచ్చుకుంటారా? బంద్ పేరుతో బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారా? అంటూ ఆయన విమర్శలు గుప్పించారు.

## బిఆర్ఎస్ ఐలాబాద్ గ్రామశాఖ అధ్యక్షుడిగా విజేందర్



వీణవంక, అక్టోబర్ 31, (మనం న్యూస్): మండలంలోని ఐలాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని సోమవారం నియమించారు. గ్రామ అధ్యక్షుడిగా పురంశెట్టి విజేందర్, ఉపాధ్యక్షుడిగా ఆశవేని శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రవీందర్, కార్యదర్శిగా తోట తిరుపతి, కోశాధికారిగా పురంశెట్టి చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా తోట సమ్మయ్య, పురంశెట్టి ప్రకాష్, సంజీవ్, పురంశెట్టి శ్రీకాంత్, చంద్రమౌళి, ఆశవేని సతీష్, కొమురయ్య లను నియమించారు.

## ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్



హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయా ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూమొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రిగా భాద్యతలు చేపట్టిన ఏకైక మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. దేశ ప్రజల అభ్యున్నతి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గరిబ్ హఠావో అనే నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలనకు ఆమె కృషి చేశారని కొనియాడారు. 1971లో భారత ప్రభుత్వపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను స్వీకరించిన మొట్ట మొదటి మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సొల్లు బాబు, కొల్లూరి కిరణ్ కుమార్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్సర్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలేటి సుశీల, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, నాయకులు చల్లూరి సమ్మయ్య, ఎర్ర రమేష్, ఎర్ర నాగరాజు, కిరణ్రెడ్డి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, అప్పాల రఘుపతి తదితరులు పాల్గొన్నారు

## రాజారాంపల్లి వద్ద భారీగా పట్టుబడ్డ నగదు



వెల్గటూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి వద్ద మంగళ వారం వాహనంలో భారీగా నగదు పట్టుబడింది. వివరాల్లోకి వెళితే రాజారాంపల్లి లో ఏర్పాటు చేసిన వాహన తనిఖీ కేంద్రం వద్ద మంగళ వారం అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వాహనంలో 3 లక్షల 32 వేల, 500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వాహన తనిఖీల ప్రత్యేక అధికారి చలపతిరావు తెలిపారు. పట్టుకున్న నగదును ఆర్వో ఆఫీస్ కు తరలిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో పెద్ద మొత్తంలో నగదును తరలిస్తే వాటికి సంబందించిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని లేదంటే వాటిని సీజ్ చేస్తామని అన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కొత్త జైపాల్ రెడ్డి, ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి కెసిఆర్



కరీంనగర్‌బ్యూరో, అక్టోబర్ 31, (మనం న్యూస్): సాదారణంగా పార్టీల్లో అభ్యర్థులను ప్రకటించాక అసంతృప్త నేతలు బయటకి రావడం సహజం, కానీ కరీంనగర్లో మంత్రి గంగుల కమలాకర్ కార్యదక్షత, పనితీరుతో దానికి భిన్నమైన శైలి ఉంది, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని ప్రచారం జరుగుతున్న కొత్త జయపాల్ రెడ్డి, కరీంనగర్ అభ్యర్థిని ఖరారు చేయడానికి ముందే ఆ పార్టీని వదిలేసి బీఆర్ఎస్‌లో చేరారు, దీంతోపాటు కరీంనగర్ కార్పోరేషన్లో ప్రాతినిధ్యం వహిస్తున్న మరో ఇద్దరు బీజేపీ కార్పోరేటర్లు మర్రిభావన, కచ్చు రవి, బీజేపీ నేత మర్రి సతీష్ ఇతర శ్రేణులు సైతం గులాబీ జెండాను చేతపట్టి ఎన్నికల రణ క్షేత్రంలో దిగారు. తాజాగా మంత్రి గంగుల వారిని తీసుకొని బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో సీఎం కేసీఆర్ తో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ భలోపేతానికి కృషి చేయడంతో పాటు రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్దిలో పాలుపంచుకోవడానికి తమ శాయశక్తులా కృషిచేస్తామని నేతలు తెలిపారు.

# కేంద్రం నిధులను దారి మళ్లించి బద్నామ్ చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర

- కాంగ్రెస్‌లో గెలిచిన వారు పక్క పార్టీలకు వెళ్లారని ప్రజలకు గ్యారంటీ ఇవ్వండి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 31, (మనం న్యూస్): కేంద్రం నుంచి వచ్చే నిధులను ఇతర పథకాలకు దారి మళ్లించి, కేంద్రం పైసా ఇవ్వలేదని బద్నామ్ చేసే కుట్రకు బీఆరెస్ తెరలేపిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో ప్రజల గోస - బిజెపి భరోసా పేరుతో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, మోదీ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని, కేంద్రం నుంచి వచ్చే నిధులను దారి మల్లించి, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ప్రజలను దారి మల్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఏనాడైనా నిరుద్యోగులు, పట్టభద్రుల సంక్షేమం కొరకు దీక్షలు చేశారా? ధర్నా లు చేశారా? ఏనాడైనా శాసన సభలో నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యలు లేవనేత్తారా? అని ఆమె ప్రశ్నించారు. ఇంకా రెండేళ్ల పదవికాలం ఉండగ, పదవుల కోసం వేంపరలాట ఎందుకు? అని జీవన్ రెడ్డికి శ్రావణి చురకలు అంటించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో గ్రామాలు, పట్టణాలకు మరింత నిధుల వరద వచ్చి, ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అక్షేపించారు. తెలంగాణా ప్రభుత్వం ఎకరాకు 10వెలు ఇస్తే, బిజెపి ప్రభుత్వం ఎకరాకు సుమారు 24,600/- సబ్సిడీ, సమ్మాన్ నిధుల కింద విడుదల చేస్తుందన్నారు.రైతుల కోసం బిజెపి కన్నా బీఅర్ఎస్, కాంగ్రెస్‌లు చేసింది ఏమి లేదన్నారు. సంక్షేమం పథకాలకు అన్నిటికి రేషన్ కార్డు తప్పనిసరి చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పదేళ్ల గడిచిన ఒక్క కొత్త రేషన్ కార్డు ఎందుకు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అనేక మంది లబ్ధిదారులు దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలకు అనర్హులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత, బిసి బంధు పథకాలు గులాబీ బంధు గా మారాయన్నారు. ఉజ్వల పథకం కింద మోదీ ఉచిత సిలిండర్‌లు ఇస్తుంటే, కాంగ్రెస్ వాళ్ళు రు 400/- లకే సిలిండర్ అని గోడలపై రాతలు రాసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ అరు గ్యారంటీలు అంటూ విస్తృత ప్రచారం చేసుకుంటుందని, కానీ కాంగ్రెస్‌లో గెలిచిన వారు వేరే పార్టీలోకి వెళ్ళరనే ఒక్క గ్యారంటీని ప్రజలకు ఇవ్వగలరా అని శ్రావణి ప్రశ్నించారు.ఎవరెన్ని కుట్రలు చేసిన, ఎంత అర్బాటలతో ప్రచారం చేసిన చివరికి గెలుపు బీజేపీ దేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రురల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,క్కఖీఇ పూదరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్నే నర్సింహారెడ్డి, రూరల్ మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు నీరేటి వెంకటేష్, బక్కశెట్టి నాగరాజ్, ఆఞకజిల్లా అధికార ప్రతినిధి కురుమ రమేష్, ఓల్లాల రాజశేఖర్, చేని శ్రీకాంత్, జంగా తిరుపతి, ఐఖీ ఇ్ఙజూజూ కన్వీనర్ పూదరి గణేష్, కొల గంగిరెడ్డి, బియ్యని రాజేందర్, ఏంబరి శేఖర్, పుదరి దరి మరియు నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అగ్రకులాల కుట్రలో అణిచివేతకు గురవుతున్న బహుజనులు

- ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి సదన్ మహారాజ్



చిగురుమామిడి, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే కాక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతుల్లో మార్పురాలేదని, అగ్రకులాల కుట్రల్లో బహుజనులు అణిచివేతకు గురవుతున్నారని ధర్మసమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి సదన్ మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రాహుల్ జూనియర్ కళాశాల ఆవరణలో ధర్మ సమాజ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి తాళ్ల నరేష్ మహారాజ్ అధ్యక్షతన ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సదన్ మహారాజ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా ఇందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సిపిఐ, కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పేద వర్గాల పక్షాన పోరాడుతున్నామని ప్రకటించుకునే నేతలు అగ్రకులస్తులు అయినందున ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అగ్రకులాల పార్టీ నేతలు ఆధిపత్యం చెలాయిస్తున్న రోజులు ఉన్నంతవరకు అణగారిన వర్గాలు మరింత అణిచివేతకు గురవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీని గెలిపిస్తే ప్రజలందరికీ సమాన గౌరవం, విద్య, ఉపాధి, వైద్యం, అలాగే భూమిలేని పేదలకు ఇల్లుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాజ్యాంగబద్ధంగా ప్రజలకు సంక్రమించే హక్కులను కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హుస్నాబాద్ బరిలో టార్చ్ లైట్ గుర్తుతో ముందుకు వస్తున్నామని ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ సతీష్, నాయకులు ఎల్లన్న, అంతే సాగర్, హరీష్, అనిల్, అమృత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పుడే సరైన గుర్తింపు

- కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్‌బ్యూరో, అక్టోబర్ 31, (మనం న్యూస్): విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన నిష్పక్షపాతంగా బాధ్యతయుతంగా వ్యవహరించినప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం భారతదేశ ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని ఏక్త దినోత్స ప్రతిజ్ఞ ను వివిధ శాఖల అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాని హజరైన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, భాద్యతాయుతమైన ఉద్యోగిగా విధులను నిర్వహించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులనేవి సర్వసాధారణమైన విషయమని, వాటిని సమర్దవంతంగా ఎదుర్కొని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు, న్యాయం చేకూరుతుందని తెలిపారు. చేసే ప్రతి పనిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల విధులను సమిష్టి కృషితో విజయవంతం చేసి జిల్లాకు మంచిపేరును తీసుకువద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 31, (మనం న్యూస్) : భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మంగళవారం సరదాపూర్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ 17వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెటాలియన్ పోలీస్ అధికారులు సిబ్బంది అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చర్యలు సూచనల ద్వారా భారతదేశం యొక్క ఏకీకరణకు పాటుపడతు ప్రతిజ్ఞ చేస్తున్నామని తెలిపారు. దేశం యొక్క అంతర్గత ,శాంతి భద్రతలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని, దేశ ఐక్యతకు పాటుపడుతూ దేశ భద్రతకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మినిస్టర్ గా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. దేశం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు రాచరిక సంస్థానాల విలీనంలో వల్లభాయ్ పటేల్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి హైదరాబాద్, జూనాగడ్ వంటి సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు ఎ.జయప్రకాష్ నారాయణ, యమ్.పార్థసారథి రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.శైలజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధి నుంచి ప్రాణాలు కాపాడిన 'యశోద' వైద్య బృందం



కరీంనగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): పాలి సైతిమీయావేరా జాక్‌టూ మ్యుటేషన్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి విజయవంతంగా చికిత్స అందించి రక్షించారు సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్యులు. పెద్దపల్లికి చెందిన సంపత్ (46) అనే వ్యక్తికి గత మే నెలలో వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ నడుపుతుండగా అకస్మాతుగా కుడికాలు పనిచేయలేదు. తర్వాత కొద్ది నిమిషాలు ఎడమ కాలు కూడా పనిచేయలేదు. రెండు కాళ్లకు పక్షవాతం రావడం జరిగింది. సాధారణంగా పక్షవాతం ఒకవైపున వస్తుంది కానీ ఇతనికి రెండు కాళ్లకు పక్షవాతం రావడం జరిగింది. ఆ సందర్భంలో వారు హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించారు. అతన్ని పరీక్షించి విజయవంతంగా నాణ్యమైన చికిత్సను అందించిన వైద్యులు వ్యాధి నుంచి పూర్తిగా రక్షించారు. దీనికి సంబంధించిన వివరాలను డాక్టర్ మోహనకృష్ణ (నరాల వైద్య నిపుణులు), డాక్టర్ మాధవ్ దంతాల (హెమటాలజిస్ట్) కరీంనగర్‌లోని యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వారి కథనం మేరకు సంపత్ అనే వ్యక్తి రెండు కాళ్లు పూర్తిగా పనిచేయని స్థితిలో యశోద హాస్పిటల్ సంప్రదించారు. ఆ సందర్భంలోఅన్ని రకాల పరీక్షలు నిర్వహించగా హిమోగ్లిబిన్ ఎక్కువగా 21 ఉన్నది అని తేలింది. అలాగే బ్రెయిన్ లో రెండు వైపులా క్లాట్స్ ఉండడం జరిగింది. పేషెంట్‌కు గతంలో బిపి షుగర్ ఏం లేవు. 2018 లో ఆయన బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. మందులు వాడడం వలన అది పూర్తిగా తగ్గిపోయింది. ఈ పేషెంట్ కు ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు ఉండవలసిన దానికంటే ఎక్కువగా ఉన్నాయని నిర్ధారణ కావడం జరిగింది. ఈ వ్యాధిని పాలి సైతిమియా వేరా జాక్ టూ మ్యుటేషన్ అనే జన్యుపరమైన అరుదైన వ్యాధిగా గుర్తించాం. వ్యాధి వచ్చిన వారిలో ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అదుపులో ఉండదు. దీనివలన ఎర్ర, తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కావలసిన దానికంటే ఎక్కువగా ఉత్పత్తి అవుతుంటాయి. ఇలా ఉత్పత్తి అవ్వడం వల్ల రక్తం చిక్కబడుతుంది. ఫ్లబాటమి అనే చికిత్స ద్వారా తన శరీరంలో ఉన్న రక్తాన్ని కొద్దిగా తీసివేయడం జరిగింది. ఇలా తీసివేయడం వలన పేషెంట్ యొక్క కాళ్లలో పది రోజుల తర్వాత కదలిక రావడం జరిగింది. పది రోజుల తర్వాత పేషెంట్ ను డిశ్చార్జ్ చేసి ప్రతిరోజు ఫిజియోథెరపీ చేయించడం ద్వారా మూడు నెలల్లో పేషెంట్ సాధారణ స్థితికి వచ్చారు. ఇప్పుడు పేషెంట్ తనకు తానుగా అన్ని పనులు చేసుకోగలుగుతూ, పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎగ్గెటి సదానందం



జమ్మికుంట రూరల్, అక్టోబర్ 31, (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎగ్గెటి సదానందం ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరు సదానందం మంగళవారం ఎగ్గెటి సదానందంకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకర్ రమేష్ అశోక్ ఫయాజ్ లక్కీ రోహిత్ సూర్య తేజకి కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తనకు అప్పగించిన బాధ్యతకు తగిన విధంగా శ్రమించి అందరికీ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



కరీంనగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): సర్దార్ వల్లభాయ్ పటేల్ 148 జయంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక 18వ డివిజన్‌లో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాడి బాలరెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ మొదటి హోంశాఖ మంత్రిగా ఎనలేని సేవలు చేశారని, భారతదేశ ఏకీకృత కార్య సాధకుడుగా ఉక్కు మనిషిగా పేరుగాంచారన్నారు. నిజాం సర్కారు తలవంచి, చాకచక్యంగా వ్యవహరించి భారత సైన్యం సహకారంతో హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేసిన ఘనులు ఆయన అని కొనియాడారు. ఆయన చేసిన మహత్కార్యం వల్లనే తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పొందారని తెలిపారు. ఆ మహానుభావుని సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పటేల్ జయంతి రోజున భారతదేశ ఐక్యత దినోత్సవం నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. దేశ యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనలో ముందుకు సాగాలని బాలరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్, వెస్ట్ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎం.లక్ష్మీరాజం, బూత్ అధ్యక్షులు పింగిళి ప్రతాప్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు పట్ల తెలుగు తమ్ముళ్ల సంబరాలు



కరీంనగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిలు మంజూరైన నేపధ్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య, పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన స్థానిక గీతా భవన్ చౌరస్తాలో మంగళవారం టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంద బోయిన రాజేశం, తీగుట్ల రమేష్ కుమార్, ఎడ్ల వెంకటయ్య, సాయిళ్ళ రాజమల్లయ్య, దాసరి రామకృష్ణారెడ్డి, రొడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రీవ చారి, ఎనిమెల్ల కిషన్, మిట్ట మల్లేశం, తాటికొండ శేఖర్, వేల్పుల లక్ష్మణరావు, ఎస్కే అహ్మద్, చెన్నిమెల్ల రమేష్, శ్రీరాముల కిషన్ బాబు, సర్దార్ జోగేంద్ర సింగ్, పోతుల రాజేష్, గోపాడి తిరుపతిరావు, తుంగ బాబు, సానాది మునిరాజ్, మేకల రాయమల్లు, దేశ నరేందర్ దత్తుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ కేసీఆర్‌తోనే సాధ్యం

- కార్మికుల పక్షపాతి సిఎం కేసీఆర్
- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని,అక్టోబర్ 31, (మనం న్యూస్): పూటకో మాట మాట్లాడే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటాలు నమ్మవద్దని సింగరేణి కార్మికుల పక్షపాతి సిఎం కేసీఆర్ అని సింగరేణి కార్మికుని బిడ్డగా.. కార్మికుల కష్టసుఖాలు తెలిసిన వాడిగా ఉద్యమ నాయకుడిగా.. మీకు మరింత సేవలందించడానికే తపన పడుతున్నానని రామగుండం ఎమ్మెల్యే,బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.మంగళవారం సింగరేణి ఆర్జీ-2 ఎరియా వకిల్ పల్లి సమీపంలో ప్రజా అంకిత యాత్ర నిర్వహించారు. కార్మికులను కలుసుకొని పేరుపేరునా పలకరించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియాలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దని అన్నారు. మారుపేర్ల సవరణ మినహా సాధారణ ఎన్నికల



లో, గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కేసీఆర్, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత నెరవేర్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోగొట్టిన వారసత్వ ఉద్యోగ హక్కును మెడికల్ ఇన్ వాలిడేషన్ పేరుతో తిరిగి పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు ఆజ్యం పోస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఈ ఎన్నికలతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా ఐటీ మినహాయింపును సాధిస్తుందన్నారు. తన కష్టకాలంలో సంజీవని పోసి బ్రతికించిన ప్రజలకు, నా జీవితం ఉన్నంతవరకు సేవ చేస్తానని, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఐటి, ఇండస్ట్రియల్ పార్కులను కూడా త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకని ఇటీవలనే గోదావరిఖనికి వచ్చిన ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన చేయించడం జరిగిందన్నారు. రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, రామగుండంను దత్తత తీసుకొని సకల సౌకర్యాలు సమకూరుస్తానని మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని మరొకసారి స్మరణకు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి, ఆర్జీ-2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు జహిద్ పాషా భానకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడు బిఆర్ఎస్ పార్టీ ఖాళీ

- మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



ముత్తారం, అక్టోబర్ 31, (మనం న్యూస్): ముత్తారం మండలం ఓడేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీకి ఖాళీ అవుతుంది పార్టీకి చెందిన సీనియర్ నాయకులు,అల్లాడి యాదగిరిరావు ఆధ్వర్యంలో బిక్కినేని కరుణాకర్ రావు,మాజీ వార్డ్ మెంబర్ బహుజన నాయకులు,కొలిపాక చంద్రయ్య, ఓగులనేన సుధాకర్ గౌడ్‌తో పాటు 50 మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సోమవారం రాత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో చైర్మన్ మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ముత్తారం మండలంలో మరింత బలోపేతం చేసి అధిక మెజార్టీ సాధించేందుకు ప్రతి కార్యకర్త పని, చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాష,ఓడేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

- బండల వాగు నుండి రైతులకు నీరు ఇప్పిస్తా
- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్



గోదావరిఖని,అక్టోబర్ 31, (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజల బతుకులు మారుతాయని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.మంగళవారం కుక్కలగూడూర్, పుట్నూర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి మక్కాన్‌సింగ్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తను ఈ ప్రాంత బిడ్డను మా కుటుంబ సభ్యులని నిరంతరం పోరాటం చేస్తున్నానని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ఇప్పటి వరకు ప్రారంభించలేదని ఆరోపించారు. ఈ ప్రాంత రైతులకు సాగు నీరు, త్రాగు నీరు ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.బండాల వాగులో నీరు నింపి రైతులకు ఇప్పిస్తానన్నారు.నవంబర్ 9న నామినేషన్ వేస్తున్నానని, ప్రజలందరు వచ్చి తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.

## బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట శ్రీనివాస్‌ను గెలిపించుకుంటాం



మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): మంచిర్యాల బిఎస్పి పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థిగా తోట శ్రీనివాస్ నియమించినందుకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ యూత్ నాయకులు ధన్యవాదములు తెలిపారు. తోట శ్రీనివాస్ టికెట్ రావడంపట్ల ఆనందం వ్యక్తం చేసారు. నియోజవర్గంలోని తాళ్లపేట్ గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహంనికి పూల దండ వేసి ఘనంగా సంబురాలు చేసుకున్నారు. తోట శ్రీనివాస్‌ను బిఎస్పి పార్టీ ఎమ్మెల్యేగా గెలిపించడానికి తమ యూత్ అంతా కలసి కట్టుగా పనిచేస్తామని అన్నారు.

## ముత్తారంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



ముత్తారం, అక్టోబర్ 31, (మనం న్యూస్): ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ ఆధ్వర్యంలో మంగళవారం,ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ, నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానిగా వారు దేశానికి అనేక సేవలను అందించారు అని నాయకులు అన్నారు. వారు ప్రధాని అయ్యాక దేశంలో బ్యాంక్‌లను జాతీయం చేసి వారు ప్రజలకు అంకితం చేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో అనేక భూ సంస్కరణలు తీసుకువచ్చారు అని తెలిపారు. గరీబ్‌క హఠావో అనే నినాదాన్ని దేశంలో మొట్ట మొదట వినిపించిన గొంతు ఇందిరా గాంధీది అని నాయకులు కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేలా శ్రీధర్‌బాబు నాయకత్వంలో అందరూ కృషి చేయాలని అని వారు చెప్పారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోనే పేదలకు పోడు భూములు,వారికి అనేక ఇండ్లను వారు కట్టించారు అని కొనియాడారు. శ్రీధర్‌బాబు నాయకత్వంలో వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాపల్లి రామన్న, గ్రామశాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొడ రత్నాకర్,సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుము రామస్వామి, కల్లూరి బాపు,గుడి కొండాల్‌రెడ్డి, చల్ల సది, నిమ్మతి ఆశాలు, చొప్పరిసది, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వందల కోట్ల అధిపతికి... పేదింటి ఆడబిడ్డకు జరుగుతున్న యుద్ధం

- అవమానాలకు గురి చేసిన నాయకులకు బుద్ధి చెప్పాలి
- బీజేపీ రామగుండం అభ్యర్థి కందుల సంధ్యారాణి
- అంతర్గంలో బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవం



గోదావరిఖని,అక్టోబర్ 31, (మనం న్యూస్): వందల కోట్లు ఉన్న అధిపతికి... పేదింటి ఆడబిడ్డకు మధ్య ఈ ఎన్నికల యుద్ధం కొనసాగుతుందని, వారికి స్థానిక ప్రజలు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. మంగళవారం అంతర్గాం మండలంలో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించి,గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కనీసం గ్రామాల వైపు కన్నెత్తి చూడని నాయకులు ఎన్నికలు రావడంతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. ఉద్యోగాల పేరుతో తన అనుచరులు చాలామంది దగ్గర డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన తనకు గుర్తింపు ఇవ్వకుండా ఎన్నో అవమానాలకు గురి చేశారని ఆరోపించారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి బిజెపి పార్టీ నుండి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. గెలిచాక ఏనాడు గ్రామాల వైపు చూడని నాయకులకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. రామగుండం మండలంలోని అంతర్గాంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న ప్రజలతో కుటుంబ సభ్యులుగా నాకు సన్నిహిత్యం ఉందని, ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు ఉన్నాయని ఇప్పటివరకు ఓటమి ఎరుగని నాయకురాలిగా గెలిపించిన ప్రజలు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఎటువంటి పదవి లేకుండా 30 ఏళ్లుగా రాజకీయంలో ప్రజలకు సేవ చేస్తున్నానని మహిళగా రామగుండం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలతో పాటు పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాగే ఎగ్లాస్ పూర్ నుండి పలువురు బిజెపి పార్టీలోకి చేరగా... సంధ్యారాణి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కందుల సత్తయ్య, ఆకునూరి కర్ణాకర్, మాదాసి శంకర్, అల్వాల కొమురయ్య, వడ్డేపల్లి పర్వతాలు, కంది రాజేందర్, తూడూరి హరీష్, దొరిశెట్టి కుమార్, కట్కూరి వెంకటేష్, అడెపు రామయ్య, దిగుట్ల స్వామి, ఐట్ల రంజిత్, గోర్క రాంబాబు, మాదాసి ఉదయ్, బాలసాని సత్తయ్య గౌడ్‌లు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారుకందుల సత్తయ్య, ఆకునూరి కర్ణాకర్, మాదాసి శంకర్, అల్వాల కొమురయ్య, వడ్డేపల్లి పర్వతాలు, కంది రాజేందర్, తూడూరి హరీష్, దొరిశెట్టి కుమార్, కట్కూరి వెంకటేష్, అడెపు రామయ్య, దిగుట్ల స్వామి, ఐట్ల రంజిత్, గోర్క రాంబాబు, మాదాసి ఉదయ్, బాలసాని సత్తయ్య గౌడ్ లు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారుకందుల సత్తయ్య, ఆకునూరి కర్ణాకర్, మాదాసి శంకర్, అల్వాల కొమురయ్య, వడ్డేపల్లి పర్వతాలు, కంది రాజేందర్, తూడూరి హరీష్, దొరిశెట్టి కుమార్, కట్కూరి వెంకటేష్, అడెపు రామయ్య, దిగుట్ల స్వామి, ఐట్ల రంజిత్, గోర్క రాంబాబు, మాదాసి ఉదయ్, బాలసాని సత్తయ్య గౌడ్‌లు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం అంతర్గాంలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిలుక శంకర్, ఆర్మల్లా శంకర్, చిలుక రమేష్, రాజేందర్, నరేష్, లక్ష్మణ్, శంకర్, గోలీవాడ సాయి కృష్ణ, గుమ్మల నరేష్, వెంకన్న, పురుషోత్తం, రవి చరణ్, రమేష్, డేవిడ్, రాజు, తిరుపతి రాజేశం తదితరులు పాల్గొన్నారు.


## సామాజిక మిత్రుల దాతృత్వం

- కిడ్నీ సమస్య బాధితురాలికి రూ.1.33 లక్షల సాయం



ధర్మపురి,అక్టోబర్ 31, (మనం న్యూస్): గత 15 నెలల క్రితం రెండు కిడ్నీలు చెడిపోగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత మహిళకు వైద్య ఖర్చులకోసం ఫేస్ బుక్ మిత్రులు రూ.1.33 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాలు ఎలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన జెల్లేల మీనాక్షి కిడ్నీల సమస్యతో బాధపడుతుంది. భర్త రమేష్ ఉపాధి కోసం ద్విచక్ర వాహనం పై పలు గ్రామాల్లో తిరుగుతూ చెద్దర్లు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పేద కుటుంబం కావడంతో కుటుంబ పోషణ భారం కాగా భర్య వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయి. మీనాక్షికి వారానికి మూడు రోజులు జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తుండగా, డయాలసిస్ ఉచితంగా చేస్తున్నప్పటికి రవాణా ఖర్చులు, మందుల ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నారు. ఇదిలా ఉండగా డయాలసిస్ చేయడానికి గత నాలుగు నెలల క్రితం సర్జరీ చేసి పైపు వేయగా,కొద్దిరోజుల క్రితం సర్జ రీ ఫెయిల్ ఆవడంతో తిరిగి సర్జరీ చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. సర్జరీ చేయడానికి రూ.1 లక్ష ఖర్చు చేయాల్సి ఉండగా ఆరోగ్య క్ష వర్తించకపోవడంతో సర్జరీ చేయించుకోలేకపోతున్నారు. వీరి దినస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని బాధిత మహిళకు వైద్య ఖర్చులకోసం సాయం అందించాలని అక్టోబర్ 4 న ఫేస్ బుక్‌లో చేసి తన భర్తకు చెందిన హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంక్ ఖాతాను పొందుపరిచాడు. ఫేస్ బుక్ పోస్ట్‌కి సంబంధించిన దాతలు రూ.1.33 లక్షలు బ్యాంకు ఖాతాకు పంపించారు. దాతల అందించిన విరాళాలను సామాజిక సేవకుడు రమేష్ మంగళవారం జగిత్యాల హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా బాధితురాలి భర్తకు పంపిణీ చేయించాడు.

## ఇంటింటికి ప్రచారంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఇంటింటికి ప్రచారంలో భాగంగా మంచిర్యాల 26 వ వార్డ్‌లో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తనను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగ గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ నా యకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్ర మంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, కౌన్సిలర్ సురేష్ బల్దా, ఇతర నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను విద్యార్థులు కొనసాగించాలి

- ప్రిన్సిపల్ బండారి కమలాకర్



సుల్తానాబాద్,అక్టోబర్ 31, (మనం న్యూస్): సుల్తానాబాద్ శ్రీవాణి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బండారి కమలాకర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను విద్యార్థులు కొనసాగించాలని అని అన్నారు. అదేవిధంగా విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక,ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ శ్రావణ్, అధ్యాపక బృందం, విద్యార్థిని పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్‌లో ముగిసిన జమ్మి వివాదం



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న జమ్మి జరిగే భూమి స్థల వివాదాన్ని ఏసీపీ ఎడ్ల మహేస్ పరిశీలించి గ్రామ కుల సంఘాలతో చర్చించి ఇరుపక్షాలను ఒప్పించి స్థల సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ జగదీష్, ఎస్సై శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు,పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మనోహర్‌రెడ్డి గెలుపే లక్ష్యం



సుల్తానాబాద్, అక్టోబర్ 31, (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గలా జూలపల్లి మండలంలోని నాగులపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,నాగులపల్లి గ్రామానికి మధ్య విడదీయరాని అనుబంధం ఉందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అనేక నిధులు వెచ్చించి నాగులపల్లి గ్రామంలో మట్టి రోడ్డు లేని గ్రామంగా సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టి తీర్చిదిద్దడం జరిగిందని, నాగులపల్లి నుండి భూపాలపట్నం గ్రామానికి వెళ్లే లింకు రోడ్డు సైతం అనేక నిధులు వెచ్చించి నిర్మించడానికి సిద్ధంగా ఉందని, నాగులపల్లి గ్రామం పూర్తిగా వ్యవసాయ ఆధారిత గ్రామం గనుక రైతులకు పూర్తిస్థాయిలో 24 గంటల ఉచిత కరెంటు తో పాటు రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలే కాకుండా, గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్‌తో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురిశెట్టి రాజేశం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుకూరి వెంకటయ్య, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ గ్రామ కో ఆర్డినేటర్ లక్కాకుల శ్రీనివాస్,నాయకులు మల్లారపు అంజయ్య, గండు ఓదెలు, లక్కాకుల మల్లేశం,పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ప్రతిజ్ఞ



సుల్తానాబాద్, అక్టోబర్ 31, (మనం న్యూస్): జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ టి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిజ్ఞ నిర్వహించారు. మంగళవారం భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్,వార్డు ఆఫీసర్లు సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



రామగిరి, అక్టోబర్ 31, (మనం న్యూస్): రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సెంటనరీకాలనీకి చెందిన కొదురుపాక అఖిల్, తరుణ్ సామ్రాట్, పవన్, అరవింద్, రాకేష్‌బాబు, పలువురు యువకులు పన్నూరు ఎంపిటిసి చిందం మహేష్ ఆధ్వ ర్యంలో మంగళవారం సెంటినరీకాలనీలోని ఐఎన్టియుసి భవనంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారిని ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతియాదవ్,మండల పార్టీ అధ్యక్షులు రోడ్డ బాబు, టౌన్ ప్రెసిడెంట్ కాటన్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మధ్యంతర బెయిల్‌పై విడుదలైన నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల ఇంఛార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్ విగ్రహం వద్ద బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మచ్చ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు దుమాల సత్యనారాయణ, మాలోత్ సూర్యనాయక్, ఎల్లారెడ్డి పేట అధ్యక్షుడు చేట్ల్యారి నారాయణ గౌడ్, గంబిరావుపేట అధ్యక్షుడు చెపూరి ప్రభాకర్, ముస్తాబాద్ అధ్యక్షుడు సుద్దాల దేవయ్య, వీర్నపెల్లి అధ్యక్షుడు పెద్దనపెల్లి రాములు, తంగళ్లపెల్లి అధ్యక్షుడు కడారి రాంరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, అబ్బానవేని ఆశయ్య, పయ్యావుల లక్ష్మణ్, బింగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

## సిపిగా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ మహంతి



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31, (మనం న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా ఎకె.అభిషేక్ మహంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి గత శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా ఉన్న ఎల్ సుబ్బరాయుడుని బదిలీ చేయగా ఆయన స్థానంలో 2011 ఐపిఎస్ బ్యాచ్‌కి చెందిన అభిషేక్ మహంతి నియమితులయ్యారు. రాచకొండ ట్రాఫిక్ డిసిపిగా పనిచేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కమిషనరేట్ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పాటించాల్సిన నియమాలు, చేయవలసిన విధుల గురించి అధికారులకు సూచనలు చేసారు. జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని అమలు చేసేలా విధులు నిర్వర్తించాలని మహంతి ఆదేశించారు. రౌడీ షీటర్లపై, ఎన్నికల వేళ గొడవలు సృష్టించే వ్యక్తులపై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహ శక్తుల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికల నియామాయావళిని అమలు పరచాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం తగిన కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## అందుబాటులో ఉంటూ.. అభివృద్ధి చేసేవాన్ని

- మరోసారి ఆశీర్వదించండి
- బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్
- జోరందుకున్న సుంకె ప్రచారం



చొప్పదండి, అక్టోబర్ 31, (మనం న్యూస్): నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ.. అన్ని విధాలా అభివృద్ధి చేసే తనను ఆశీర్వదించి మరో సారి విజయాన్నందించాలని చొప్పదండి శాసనసభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చొప్పదండి మండలం భూపాలపట్నం, వెదురుగట్టు, కొలిమికుంట, చాకుంట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు రవిశంకర్‌కు మంగళ హారతులు, డప్పు చప్పుళ్లతో ఆహ్వానం పలికారు. రాబోయే ఎన్నికల్లో మద్దతు పలికి మరోసారి విజయాన్నందిస్తామని ఆయా గ్రామాల్లోని ప్రజలు సుంకెకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణలో జరుగుతోన్న అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలకు దూరం చేయాలన్న కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్షఅని సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా, ప్రధానంగా చొప్పదండి నియోజకవర్గంలో జరుగుతోన్న అభివృద్ధి, అమలవుతోన్న సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుపై ఓటు వేసి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని, ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదన్నారు.

# కారు కథ.. కంచికేనా...!?

- గులాబీకి గుచ్చుకున్న అసమ్మతి ముల్లు
- చెయ్యి, ఏనుగు మధ్యనే పోటీ తప్పదా..!?
- సీఎం రాకతోనైనా.. కార్యకర్తల్లో జోష్ పెరిగేనా
- కారులో ఆ నలుగురు తప్పా.. అంతా ఖాళీ







పెద్దపల్లి, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కారు కథ ముసిగినట్లేనని జిల్లాలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. కర్ణుని చావుకి సవాలక్షా కారణాలు అన్నట్లు, దాసరి మనోహర్‌రెడ్డిని ఓడించేందుకు సొంత పార్టీ కార్యకర్తలు, నాయకులే కంకణం కట్టుకున్నట్లుగా పరిస్థితులు మారిపోయాయి. పెద్దపల్లి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ఎదురుగాలి వీస్తోంది. కారు జోరు అని ప్రచారం జరిగినా లోలోపల మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీలో ఒకరిద్దరు చేరడంతో సోషల్ మీడియా వేదికగా పెద్దగా ప్రచారం చేసుకుంటున్నారు. కానీ అధికార పార్టీ నుంచి ఇతర పార్టీలకు వందలాది మంది వెళ్తుండడం ఆ పార్టీలో అనిశ్చితికి అద్దం పడుతోంది.. ఆయన అనుచరులు కొందరైతే మళ్లీ గెలిస్తే మారక్తం తాగుతాడంటూ.. ప్రధాన కూడళ్లలో చర్చ జోరందుకోవడం ఇందుకు మరింత బలాన్ని చేకూర్చేలా ఉంది. పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్‌రెడ్డి రెండు సార్లు గెలిచి మూడోసారి గెలిచేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఆయన ప్రవర్తన, నియంత పాలన, అధికారం అడ్డంపెట్టుకొని కక్ష సాధించే ధోరణి వల్లే ఒక్కొక్కరుగా పార్టీ క్యాడర్ చేజారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రోజు రోజుకు పార్టీ నుంచి బయటకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతుండడం గమనించిన ఆయన బుజ్జగింపులు మొదలు పెట్టినా.. అవి ఏమాత్రం ఫలించడం లేదు. పార్టీలో ఆ నలుగురు తప్పా ఎవరిని దగ్గరగా రానీయక పోవడంతో కారులో నుంచి మొత్తం క్యాడర్ అంతా ఖాళీ అయ్యే స్థితికి చేరుకుంది. బీఆర్ఎస్‌లో అవమానాలు భరించలేక మాజీ ఎమ్మెల్యే, మాజీ చైర్మన్, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, సింగిల్‌విండో చైర్మన్‌లు, డైరెక్టర్లు ఇలా నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలో పెద్ద ఎత్తున కారు దిగి ఏనుగు, చేతిని అందుకున్నారు. తాజాగా ఎమ్మెల్సీ అనుచరులు సైతం కారు దిగి చెయ్యందుకున్నారు. ఇంకా ప్రధాన నాయకులు చాలా మంది సీఎం సభ అనంతరం పూర్తిగా కారు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. పెద్దపల్లి నియోజకవర్గంలో చేతికి, ఏనుగుకు మధ్య హోరా హోరీ పోరు ఉండబోతోందని చర్చ జరుగుతోంది. కారును ఏనుగు తొక్కడంతో కారు మూడో స్థానానికి దిగజారిపోయి ఉక్కిరి బిక్కిరి అవుతోందనే ప్రచారం ఊపందుకుంది. నవంబర్ 7న సీఎం కేసీఆర్ రాకతోనైనా కార్యకర్తల్లో ఏమైనా కాస్త జోష్ పెరిగేనా...!? అనే సందిగ్ధంలో గులాబీ శ్రేణులు ఉన్నట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ వస్తే ప్రజాస్వామ్యం ఖూనీ

- మేడిగడ్డ ప్రాజెక్టుపై కెటిఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా..
- ఏడు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్‌ను ఓడించేందుకు కృషి చేస్తున్నాం
- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 31, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని ఆ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. మళ్లీ దళిత బంధు పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి అది కూడా ఆచరణలో చేయలేకపోయిందన్నారు. కేవలం అక్కడక్కడ బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. హుజురాబాద్ ఎన్నికల తర్వాత దళిత బంధువుని రాష్ట్రంలో అందరికీ తప్పకుండా అమలు చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదని కొరివి ప్రశ్నించారు. దళిత సమాజాన్ని మభ్య పెటడమే లక్ష్యంగా కెసిఆర్ పెట్టుకున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అది కాకుండా గ్రూప్ వన్ తో పాటు ఇతర పరీక్షలన్నీ లీకేజీలకు గురై రద్దు అవడంతో కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చదివిన విద్యార్థుల బతుకులు అయోమయంలో పడ్డాయన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వ మూలంగానే వైఫల్యం చెందిందన్నారు. డబుల్ బెడ్ రూములు ఎందుకు ప్రజలకు పేదలకు పంచలేదని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ మాటలు ఏమైనాయి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల గోదావరి ద్వారానే నీటి సరఫరా జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఇప్పటివరకు రాలేదన్నారు. మీరు కట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగి పోతుందని దీనిపై బహిరంగ చర్చకు ఇంటర్నేషనల్ ఇంజనీర్ బిక్షం ఆధ్వర్యంలో సిద్ధమా అని కెటిఆర్‌కు సవాల్ విసిరారు. కరీంనగర్‌లో ధరణి మూలంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సీతారాంపూర్‌లో ఇల్లు కట్టుకున్న వ్యక్తి ఇల్లును ప్రొక్లైన్ తో కూల్చి వేశారని మండిపడ్డారు. రైతు బంధువులో పెద్ద రైతులకి లాభం జరిగిందని చిన్న రైతులకు లాభం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేయొద్దని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్‌కు 15 సీట్లు దాటవని జోస్యం చెప్పారు. కరీంనగర్ పార్లమెంటులో ఏడు అసెంబ్లీ వర్గాల్లో బిఆర్ఎస్ ఓటమికి ప్రజామిత్ర కృషి చేస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చిగిరి శ్రీధర్, బోయినపల్లి చంద్రయ్య చామనపల్లి చంద్రశేఖర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు

- నోడల్ అధికారి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఎన్నికల బృందాలతో సమన్వయం
- సి-విజల్ యాప్‌పై విస్తృత స్థాయి ప్రచారం కల్పించాలి
- సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు తిప్పికొట్టేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించేందుకు సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నమేదయ్యే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పని తీరును మంగళవారం విలేకరుల సమావేశంలో వివరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ఎన్నికలప్రవర్తన నియమావళిని, నిబంధనలను నిష్పక్షపాతంగా అమలు చేస్తూ, ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రానికి జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించామని, నోడల్ అధికారి జిల్లాలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై క్షేత్రస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికలలో జరిగే వివిధ రకాల ఉల్లంఘనలపై 1950టోల్ ఫ్రీ నెంబర్, సి-విజల్ యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు నేరుగా ఫిర్యాదులు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. 1950ట్రోల్ ఫ్రీ నెంబర్ నుంచి ఫిర్యాదుల స్వీకరణ కోసం బ్లాక్ 4లో 24గంటల పాటు పనిచేసే కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 1045 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసుకొని వెంటనే నోడల్ అధికారి పశు సంవర్ధక శాఖ అధికారికి సమాచారం అందించి, సంఘటన జరిగే ప్రాంతానికి సమీపంలో ఉన్న ఎన్నికల బృందాలను అలర్ట్ చేసి సమస్య పరిష్కరిస్తున్నామని అన్నారు. మొబైల్ ఫోన్ నుంచి సి-విజల్ యాప్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని, సి-విజల్ యాప్‌లో లైవ్ వీడియో రికార్డింగ్, లైవ్ ఫోటో మాత్రమే ఆప్‌లోడ్ చేయవచ్చని అన్నారు. సి-విజల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసిన వారి ఫోన్ నంబర్, పేరు గోప్యంగా ఉంటాయని తెలిపారు. సివిజల్ యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులను బ్లాక్ 3లో ఉన్న బృందం పరిశీలించి, రిజిస్టర్‌లో నమోదు చేసి, జిపిఎస్ వినియోగిస్తూ నోడల్ అధికారి ద్వారా సమీపంలో ఉన్న ఎన్నికల బృందాలను అలర్ట్ చేసి వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సి విజల్ యాప్‌పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24గంటల పాటు పనిచేస్తుందని, దానికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో నమోదయ్యే ఎన్నికల కేసుల ఎఫ్.ఐ.ఆర్ కేసులు, 1950టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, పరిష్కరించిన ఫిర్యాదులు, జప్తు చేసిన నగదు, బంగారం ఇతర ముఖ్యమైన ఆభరణాల వివరాలు, విడుదల చేసిన నగదు, బంగారం ఇతర ఆభరణాల వివరాలు ప్రతి రోజు మీడియాకు అందే విధంగా జిల్లా పౌరసంబంధాల అధికారి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మెరాజ్ మహమూద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి, ఈ.డి.ఎం.కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



వేములవాడ, అక్టోబర్ 31, (మనం న్యూస్): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంబేద్కర్ విగ్రహ ప్రాంగణ అభివృద్ధి కోసం, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల కొరకు స్టడీ సర్కిల్, లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు వినతిపత్రం అందజేసిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వేములవాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరిస్తూ విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుండా శ్యామ్, కోనరావుపేట మండల అధ్యక్షులు దప్పుల ప్రేమ్ కుమార్, వేములవాడ మండల అధ్యక్షుడు అన్నవేణి రంజిత్ ముదిరాజ్, చందుర్తి మండల అధ్యక్షుడు లక్కె సాగర్, పడిగెల అనిల్, పాల్గొన్నారు.

## అభివృద్ధి, ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి

- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్ 31, (మనం న్యూస్): అభివృద్ధి, ప్రజల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాయినగర్, బోనాలవాడ, కోరుట్ల బస్ స్టాండ్ ప్రాంతాల్లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆరు గ్యారంటీ కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. తమ బిడ్డగా ఆశీర్వదించి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకోవాలని కోరారు. యువత, బడుగు, పేద, బలహీన వర్గాల ప్రజలు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతుబరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.15000, మహిళలకు రూ. 2500, రూ. 500 కు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు రూ. 500 బోనస్, రైతు కూలీ కింద రూ. 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలు

- దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



పెద్దపల్లి, అక్టోబర్ 31, (మనం ప్రతినిధి): దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశప్రజలలో మనమంతా భారతీయుల మనే భావనను సుస్థిరం చేసిన మహానీయుడు అని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతామని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచటానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని జిల్లా కలెక్టర్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే తెలంగాణలో సామాజిక మార్పు

• బిజెపి అభ్యర్థి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో, దొరల దోపిడీ పాలనను సాగిస్తోన్న బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తేనే సామాజిక మార్పు మొదలవుతుందని ఆర్మూర్ బీజేపీ అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని తల్వేద, లక్కంపల్లి, చిమ్రాజ్ పల్లి, మల్లారం గ్రామాలలో ప్రజలతో మమేకమై కలియ తిరుగుతూ గడపగడపకు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇసుక కాంట్రాక్టులు, నిధుల దోపిడీతో ఎమ్మెల్యే బావ బామ్మర్ది, బంధువుల గణం, జీవన్ రెడ్డి కుటుంబం మాత్రమే బాగు పడిందని ధ్వజమెత్తారు. జనాల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే, జనాలపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పడంతో పలు గ్రామాల్లో బిజెపిలో భారీ చేరికలు జరిగాయి. గ్రామ యువకులు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపిటిసిలు బిజెపి పార్టీ కండువా కప్పుకుని బిజెపికి జై కొట్టారు. బిజెపి అధికారంలోకి రాగానే లక్కంపల్లిలో సెజ్ భూములు కాపాడుతానని, వందలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. భాజాపా ప్రభుత్వం వస్తే రైతులందరూ బాగుపడతారని, ఇంటింటికి రెండు పెన్షన్లు వస్తాయని చెప్పుకొచ్చారు. లక్కంపల్లి గ్రామ ప్రజలు భాజాపాకే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలో గ్రామస్తులందరూ ఏకం కావాలని రౌడీ, అరాచక పాలనకు స్వస్తి చెప్పి అమూల్యమైన ఓటు బీజేపీకి వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా లక్కంపల్లి మాజీ ఎంపీటీసీ భాగ్య, చిన్నయ్య,మల్లారం అశోక్,చిమ్రాజ్ పల్లి గ్రామానికి 100మంది బిఆర్ఎస్ నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి సమక్షంలో చేరారు వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆర్మూర్ అసెంబ్లి కన్వీనర్ పలిపు రాజు,మండల అధ్యక్షుడు బూతం సాయిరెడ్డి, అబి గంగారెడ్డి,కెప్టెన్ సాయిరెడ్డి, విపుల్ రావు, రవి తదితరులు పాల్గొన్నారు.



## పచ్చని తెలంగాణలో కాంగ్రెస్ చిచ్చు పెడుతోంది

• బిఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి



కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 31, (మనం న్యూస్): మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం సాగించిన కాంగ్రెస్ పార్టీ పచ్చని తెలంగాణలో చిచ్చు పెడుతోందని ఆసిఫాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి వ్యాఖ్యానించారు. మంగళవారం రెబ్బన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే అభ్యర్థిపై హత్యాయత్నం అనేది కాంగ్రెస్ నీచపు బుద్ధి రాజకీయాలకు నిదర్శనంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము, ధైర్యముంటే ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికల్లో తలపడాలని ఆమె సవాల్ విసిరారు. నిత్యం ప్రశాంతంగా ఉండే తెలంగాణ రాజకీయాలను హత్యల మయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందన్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి అతడిని బిఆర్ఎస్, బీజేపీ కార్యకర్తగా చూపించడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని లక్ష్మి విమర్శించారు.

## చెన్నూరు అభివృద్ధికి బిఆర్ఎస్ చేసిందేమి లేదు

• పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యనారాయణ



మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్ ): చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెన్నూరు పెద్ద చెరువు కింద దాదాపు 500 ఎకరాల పంట పొలాలు ఉన్నాయని, వాటికి కాలువలు లేవని, కనీసం రైతులను ఆదుకునే ప్రయత్నం కూడా జరగలేదని తెలిపారు. చెన్నూరు పెద్ద చెరువు తూము కింద కాలువలు లేక రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తూము నుంచి నీరు వదిలితే సగం నీరు పొలాల్లోకి, సగం నీరు వాగులోకి పోతు నీరు వృధా అవుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక రోడ్డు కూడా వేయలేదని, తట్టెడు మట్టి కూడా పోయలేదని, నాళాలు పూడిక తీయటం లేదని తెలిపారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు ఏమిటో చెన్నూరు ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. మారమ్మ గూడెం,, నల్లగొండ పోచమ్మ, కోటబొగూడ, పద్మ శాలి, చాకలి వాడ, బొక్కల. గూడెం ఇలా అన్ని వాడల రోడ్ల గురించి పట్టించుకోలేదని, ప్రభుత్వం నీతులు చెప్పుడు తప్ప పని మాత్రం జరుగలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, సమగ్రాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న కాంగ్రెస్‌కే మద్ధతునివ్వాలని సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం




బెల్లంపల్లి, అక్టోబర్ 31, (మనం న్యూస్): స్థానిక కాంటా చౌరస్తా వద్ద రామగుండం కమిషనరేట్ పోలీస్ కళా బృందం, బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డయల్ 100, సైబర్ క్రైమ్, మూఢనమ్మకాలు, పోలీస్ అమరవీరుల త్యాగాలు, ఓటు వినియోగంపై కళా బృందం ఆధ్వర్యంలో పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి సదయ్య, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, ఎస్ఐలు ప్రవీణ్, రమేష్, విక్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖరారుతో ఊపందుకున్న ప్రచారం

మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో బరిలో నిలిచే అన్ని పార్టీల అభ్యర్థుల ఖరారుతో మంచిర్యాల జిల్లాలో ప్రచారం మరింత ఊపందుకుంది. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గాలలో ముఖ్య రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలతో పాటు ఈసారి బిఎస్పి కూడా అభ్యర్థులను బరిలోకి దించింది. మంచిర్యాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, కాంగ్రెస్ నుంచి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బిఎస్పి అభ్యర్థిగా తోట శ్రీనివాస్ లు పోటీ చేయబోతుండగా ,ఇక బిజెపి అభ్యర్థిగా రఘునాథ్ ఎరవెల్లిని ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ నియోజకవర్గంలో బిసి నినాదం ఎక్కువగా వినిపిస్తుండటంతో బిజెపి ఇక్కడ బిసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష గౌడ్ ను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిసి మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ ను బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,31,871 కాగా, మహిళ ఓటర్లు 1,32,292, ఇతరు ఓటర్లతో కలిపి మొత్తం 2,64,186 ఓటర్లు ఉన్నారు .ఇందులో పురుష ఓటర్ల కంటే మహిళల ఓట్లే ఎక్కువ, అంతే కాదు బిసి సామాజిక వర్గానికి చెందిన పెరుక, మున్నూరుకాపు ,గౌడ, ఇతర కులాల ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ ఇద్దరు ఓ.సి అభ్యర్థులతో ఇద్దరు బిసి అభ్యర్థులుడీ అంటే డీ అంటూ సమరం సాగుతుందన్న మాట. ఇక చెన్నూర్ (ఎస్.సి ), నియోజక వర్గంలో బారాసా ఎమ్మెల్యే బాల్క సుమన్ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్‌తో సిపిఐ. పొత్తు ఫైనల్ అయితే ఈ పార్టీ అభ్యర్థిగా రేగుంట చంద్ర శేఖర్ సిద్ధంగా ఉన్నారు. అయితే వస్తున్న వార్తల ప్రకారం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిని నిలబెడుతునున్నట్లు రూఢీ అవుతున్నది. మొదట మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు వైపు మొగ్గు చూపిన కొన్ని సమీకరణాల దృష్ట్యా నాటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ,పెద్దపల్లి మాజీ ఎంపి గడ్డం వెంకట స్వామి కొడుకు వంశీ ని పోటీలో నిలబెడు తున్నట్లు తెలుస్తోంది.ఇక్కడ విశేషం ఏమిటంటే గడ్డం వెంకట స్వామి అన్న, మాజీ మంత్రి గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ ఇక్కడ పోటీ చేసి గెలిచి మంత్రి పదవి కూడా పొందారు.ప్రస్తుతం ఈ నియోజకవర్గాన్ని వదలిపెట్టి బెల్లంపల్లిని ఎంచుకుని పోటీచేస్తున్నారు. ఇక బిజెపి తమ పార్టీ అభ్యర్థి విషయంలో ఈ నిర్ణయం తీసుకోక మల్లగులాలు పడుతోంది. ఇక ఈ నియోజకవర్గం లో పురుష ఓటర్లు 91,964 కాగా, మహిళ ఓటర్లు 92,147, ఇతరు ఓటర్లతో కలిపి మొత్తం 1,84,117 ఓటర్లు ఉన్నారు. ఇక బెల్లంపల్లి (ఎస్.సి ) నియోజక వర్గంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బారాసా నుంచి తిరిగి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు, అప్పటి తెలుగుదేశం పార్టీ నుంచి ఆసిఫాబాద్ నియోజక వర్గం లో ఎమ్మెల్యే గెలిచినా మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు, అయితే ఇక్కడ బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కొయ్యాల ఎమాజీకి టికెట్ ఇవ్వాలని అధిష్టానం మీద ఆయన వర్గం ఒత్తిడి ముమ్మరం చేసింది. ఇక బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాడి నర్సయ్య పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం లో పురుష ఓటర్లు 84,790 కాగా, మహిళ ఓటర్లు 84,796 ,ఇతరు ఓటర్లతో కలిపి మొత్తం 1,69,598 ఓటర్లు ఉన్నారు. కాగా ఇక్కడ ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ మూడు నియోజక వర్గాల్లో సింగరేణి కార్మికుల ,వారి కుటుంబ సభ్యుల ఓట్లు కూడా చలా కీలకం. వీరి ఓట్లు గెలుపు ఓటములను నిరయిస్తాయి. ఇదిలా ఉండగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక నియోజకవర్గాల్లో గంట ముందే పోలింగ్ ముగించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఈసీ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఇందులో ఈ మూడు అనగా చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజక వర్గాలు ఉన్నాయి, వీటితో పాటు సిర్పూర్, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం కూడా ఉన్నాయి. ఈ స్థానాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 వరకే పోలింగ్ జరగనుంది.

మిగతా 106 స్థానాల్లో ఉదయం 7 నుంచి సా యంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# విద్యుత్ ఛార్జీలు మాఫీ చేస్తాం

• మాజమంత్రి సుదర్శన్ రెడ్డి



బోధన్ అక్టోబర్ 31(మనం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గృహ విద్యుత్ ఛార్జీలు మాఫీ చేస్తామని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళ వారం బోధన్ మండలంలోని ఊట్ పల్లి, బెల్లాల్, అమ్దాపుర్, రాజీవ్ నగర్ తండా, ఎరాజ్ పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గృహ విద్యుత్ బిల్లుల పై మహిళలు ఆందోళన వ్యక్తం చేయడం తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన నిరుపేదలకు గృహా నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో తాము ఇందిరమ్మ గృహ నిర్మాణ ఫదకం కింద ఇళ్లు నిర్మించి ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పేదలు ఇళు నిర్మించుకునేలా సహకారం అందించామని,ప్రస్తుత ప్రభుత్వంలో బోధన్ నియోజకవర్గంలో ప్రభుత్వం ఇస్తామని చెప్పిన రెండు పడకల గదుల ఇళ్ళ నిర్మాణాలను నియోజకవర్గంలోని ఒక్క గ్రామంలో కూడా చేపట్టలేదని విమర్శించారు. తాము అధికారం లో ఉన్నపుడు ఇచ్చిన రేషన్ కార్డులు మినహా కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ హయాంలో పంపిణీ చేసిన భూములకు ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేయకపోగా వాటిని వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో భూకబ్జాలు అధికం అయిపోయాయని ఆయన విమర్శించారు. ఖాళీ భూములను కబ్జా చేయడానికి ఎమ్మెల్యే షకీల్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ధరణిలో వచ్చే భూ సమస్యలను పరిష్కరించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అధికారంలోకి వస్తే పట్టాలు పంపిణీ చేయని నిరుపేద రైతుల లందరికీయాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో పిసిసి ప్రతినిధి గౌగా శంకర్, బోధన్ మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి,మాజీ చైర్మన్ అనంపల్లి ఎల్లయ్య, కౌన్సిలర్‌జు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, అల్లే రమేష్, సాలుర మండల పార్టీ అధ్యక్షుడు మందర్న రవి, మాజీ ఎంపిటిసి శంకర్, హరికాంత్ చారి, కాంగ్రెస్ నాయకులు గణపతి రెడ్డి, సురేందర్, పోరడి గంగాధర్, తోట గంగాధర్, చిత్రాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

• ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 31, (మనం న్యూస్) : తెలంగాణలో రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సరైన ప్రణాళికతో పారదర్శకంగా, పకడ్బందీగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి అధికారి,సిబ్బంది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ నుండి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్న దృష్ట్యా నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాలని, అధికారులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.గత ఎన్నికల సంబంధిత నేర చరిత్ర ఉన్నవారు, రౌడి షీటర్లు, ఎన్నికలలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మాధకద్రవ్యాలు ,మద్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.జిల్లాకు వచ్చిన కేంద్ర బలగాలతో క్రిటికల్ కేంద్రాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి జిలాల్లో తనిఖీల్లో 43,33,475 రూపాయలు, 1033.35 లీటర్ల మద్యం,9 కిలోల 450 గ్రాముల గంజాయి,1,37,035 రూపాయల ఓటర్లను ప్రలోభ పరిచే వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 281 కేసులలో 785 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్ట్ ల వద్ద, జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, నాగేంద్రాచారి, రవికుమార్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## తప్పుడు మెసేజ్‌లు పెడుతున్న వ్యక్తిపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



బోధన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): తమ నాయకుడి ఫోటోలు, తమ ఫోటోలను వాడి ఫేక్ ఐడిని సృష్టించి సామాజిక మాధ్యమం ఫేస్ బుక్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిపై కాంగ్రెస్ నాయకులు మంగళవారం బోధన్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసరా అనే వ్యక్తి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ తమ వ్యక్తిత్వానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బోధన్ పట్టణ యూత్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు తలారి నవీన్, కాంగ్రెస్ నాయకులు దాము, కలీం, కౌన్సిలర్ ఇమ్రాన్ షరీఫ్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో సరదా

• బ్యాట్ పట్టిన కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి



బోధన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మంగళవారం స్థానిక శక్కర్ నగర్ మైదానంలో యువకులతో సరదాగా క్రికెట్ ఆడారు. కాసేపు వారితో కలిసి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా మైదానంలో నెలకొన్న సమస్యలను యువకులు ఆయన దృష్టికి తీసుకురాగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. క్రీడా మైదానంలో నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. మైదానం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ తాహెర్ బిన్ హందాన్, టౌన్ ప్రెసిడెంట్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్‌లు శరత్ రెడ్డి, మహమ్మద్ మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్ షరీఫ్, శ్రీకాంత్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, దాము, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, భద్రరావు, విజయ్, సాయిలు,రిజ్వాన్, నాజర్, చిరంజీవి, కలీం, ఆమెన్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, సార్, రాజీవ్ నగర్ తండా, ఊటపల్లి ,అందాపూర్, ఏరాచపల్లి, ప్రచారం కోసం గ్రామాలకు వెళ్లే సమయంలో ఉదయం,8.30,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, క్రికెట్ ఆడే క్రీడాకారులను కలవడం జరిగింది అక్కడ పరిస్థితులను తెలుసుకొని ఆ గ్రౌండ్‌కి కావాల్సిన సదుపాయాలను, క్రీడాకారులు చెప్పడం,ఆ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తీరుస్తానని గ్రౌండ్‌కి ఫెన్సింగ్ గ్రౌండ్ లెవెల్,గ్రౌండ్కి డ్రైనేజ్ సిస్టం, కల్పిస్తానని అక్కడ, హామీ ఇవ్వడం క్రీడాకారులకు హామీ ఇవ్వడం జరిగింది అలాగే, క్రీడాకారులతో కొంతసేపు ముచ్చటించి వారితో క్రికెట్ ని ఆడడం, అలాగే అక్కడ యువకులకు చదువుతూ క్రీడలు ఆడి తమ తల్లితండ్రుల పేరు ప్రతిష్టలు పెంచాలి దేశ ప్రతిష్టలు పెంచాలి అని చెప్పడం జరిగింది,అందులో పాల్గొన్నవారు.

## ప్రేంసాగర్‌రావు చేతిలో మోసపోయిన ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం జరగాలి

• బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్



మంచిర్యాల, అక్టోబర్ 31, (మనం న్యూస్): కాంగ్రెస్ నాయకుడు ప్రేంసాగర్ రావు చేతిలో మోస పోయిన ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం జరగాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండు చేశారు. మంగళవారం సిసిసి కార్నర్‌లో ఇండ్ల పట్టాల బాధితులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏప్రిల్ 2013 లో కాంగ్రెస్ హయాంలో ఎంఎల్‌సిగా ఉన్న ప్రేమ్ సాగర్ రావు చెల్లని పట్టాలు ఇచ్చి నెల రోజుల లోపల భూమి ఇస్తా అని హామీ ఇచ్చి, భూమి ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. అదేవిధంగా గత 10 సంవత్సరాల నుంచి ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం చేయకుండా ఎమ్మెల్యే దివాకర్ రావు కూడా బాధితులకు అన్యాయం చేసారన్నారు. బిజెపికి రానున్న ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఇండ్ల పట్టాల బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆగల్ డ్యూటీ రాజు, పనుగంటి రంగారావు, సత్రం రమేష్, ఈర్ల సదానందం, సామ్రాజ్ రమేష్, రానవేణి శ్రీను, మద్ది సుమన్, కుర్రే చక్రి, బద్రి శ్రీకాంత్, తిప్పని భీమాయ్య, అంబాలా సాగర్, సిరికొండ రాజు, రాయమల్లు తిరుపతి, కొంతమ మహేందర్, రాగిడి రవి, తడూరి మహేష్, సత్యనారాయణ,బుసరపు తిరుపతి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్టీపిసిలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

జ్యోతినగర్, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఎన్టిపిసి పరిశ్రమలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్మినెంట్ టౌన్ షిప్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీజీఎం కేదార్ రంజన్ పాండూ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టౌన్ షిప్ లో ప్రభాత నడక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, గుర్తింపు సంఘం, అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

- జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్



ఖమ్మం, అక్టోబర్ 31, (మనం బ్యూరో): ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు తప్పక వినియోగిం చుకొనేలా అవగాహనకు మంగళవారం నూతన కలెక్టరేట్‌లో వినూత్నంగా ప్రభుత్వ సిబ్బందికి నవంబర్ 30న ఓటు వేయాలని ప్రత్యేకంగా రూపొందించిన బ్యాడ్జీలు, ప్రభుత్వ వాహనాలకు స్టిక్కర్లు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే, పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందని, 70 శాతం పోలింగ్ పట్టణంలో జరిగిందని, పోలింగ్ శాతం పట్టణ ప్రాంతాల్లో పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో వున్నారు కావున వారికి పోలింగ్ తేదీతో ఓటు వేయాలని స్ఫూర్తి కలిగేలా వుంటుందని, దానిని చూసి ప్రజల్లోనూ చైతన్యం వస్తుందనే ఆలోచనతో బ్యాడ్జిలు, స్టిక్కర్లు తయారుచేయించి, ఉద్యోగులందరికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు అందరూ పోలింగ్ తేదీ నవంబర్ 30 వరకు ఇట్టి బ్యాడ్జీలు ధరించాలని, తమ వాహనాలపై స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ద్విచక్రవాహనాలకు స్టిక్కర్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికి ఓటు హక్కు కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి వి. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే మధిర అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు



మధిర, అక్టోబర్ 31, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు.మంగళవారం ఉదయం మధిర పట్టణంలోని వైరా రోడ్డు నందు బీఆర్ఎస్ పట్టణ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు. అలానే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కుల నిర్మాణం సహా కోట్లాది రూపాయల అభివృద్ధిని మధిరకు అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో ఓటేసి ఆశీర్వదించాలని తద్వారా మీ అందరికీ అండగా నిలబడి ప్రజలందరి సహకారంతో మధిరను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. రూ. 30 కోట్ల రూపాయలతో మధిర పట్టణంలో పలు అభివృద్ధి పనులుకొనసాగుతున్నాయన్నారు.మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఉషోదయ విద్యాలయ పూర్వ విద్యార్థుల ఔదార్యం

- మానసిక వికాస కేంద్రానికి చేయూత



నేలకొండపల్లి, అక్టోబర్ 31(మనం న్యూస్): మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ ఉషోదయ రెసిడెన్షియల్ విద్యాలయం పూర్వ విద్యార్థులు తమ ఔదార్యం ప్రదర్శించారు. 1990– 91 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఖమ్మంలోని మానసిక వికలాంగుల కేంద్రాన్ని సందర్శించారు. అట్టి కేంద్రంలో నిర్వాహకులు దివ్యాంగ విద్యార్థులకు చేస్తున్న సేవలను, విద్యా బోధన, వారిలో మానసిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కార్యక్రమాలను చూసి చలించిపోయారు. పాఠశాలలో నిర్వాహకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గత అనేక ఏళ్లుగా మానసిక విద్యార్థులకు సేవలు చేస్తున్న ప్రభుత్వం గుర్తించకపోవడంతో పాటు ఎటువంటి నిధులను మంజూరి చేయడం లేదని నిర్వాహకులు తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. దాతలు అందించిన సహాయ సహకారాలతోనే మానసిక వికాస కేంద్రాన్ని అనేక సమస్యల నడుమ కొనసాగిస్తున్నట్లు తెలిపారన్నారు. మానసిక వికాస కేంద్రంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వాహకుల చెప్పిన మాటలు విన్న పూర్వ విద్యార్థులు మానసిక వికాస కేంద్రం పేరుతో విద్యార్థులకు చేస్తున్న సేవలు వెలకట్టలేనిదిగా భావించి తమ సంఘం తరపున కొంత ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా అందరిని సంప్రదించి పదివేల రూపాయల నగదును పోగేసి మానసిక వికాస కేంద్రం నిర్వాహకులకు విద్యార్థుల భోజన ఖర్చుల నిమిత్తం అందజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉసిరికాయల శ్రీను, రమేష్, సత్యనారాయణరెడ్డి, లింగస్వామి, చల్లగుండ రమేష్, మీరా తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లూ జనంలోనే ఉన్నా.. ప్రతి ఇంటికీ సంక్షేమం అందించా

- విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి
- పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూ సేకరణ
- పని చేసే ప్రభుత్వాన్ని, అందుబాటులో ఉండే ఎంఎల్ఏను గెలిపించండి
- సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య



ఖమ్మం, అక్టోబర్ 31, (మనం బ్యూరో): మూడు సార్లు గెలిచిన నేను ఈ 15 ఏళ్లలో నిత్యం ప్రజల్లోనే ఉన్నానని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించానని సత్తుపల్లి ఎంఎల్ఏ వెంకటవీరయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్యారంగ వ్యాప్తికి ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు. పూర్తి వ్యవసాయాధారిత ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో పామాయిల్ రైతుల కోసం ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూసేకరణ చేసినట్లు తెలిపారు. నాలుగో సారీ తనను గెలిపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. బుధవారం సిఎం కేసీఆర్ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండల కేంద్రంలో జరుగనున్న ప్రజాఆశీర్వాద సభలో పాల్గొనేందుకు రానున్న నేపథ్యంలో సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మనం దినపత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**మనం** : సత్తుపల్లిలోని గత 15 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి ఏమిటి?

**సండ్ర** : సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో, పెనుబల్లిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, 22 పల్లె దవాఖానాలు, నూతనంగా సబ్ సెంటర్ల నిర్మాణం చేపట్టాం. పీహెచ్సీల ఆధునీకరణ చేశాం. మన ఊరు మనబడి ద్వారా సుమారు 50 పాఠశాలలో ఆధునీకరణ పనులు చేశాం. సత్తుపల్లిలో నూతన స్టేడియం నిర్మాణం, అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం, రెండు కోట్ల రూపాయలతో షాది ఖానా, క్రిస్టియన్ భవన్, చాకలి ఐలమ్మ భవనం, ఇతర వర్గాల భవనాలైనటువంటి గౌడ భవనం, పద్మశాలీల భవనం, యాదవ భవనం, సత్తుపల్లిలో టూరిజం స్పాట్‌గా అర్బన్ పార్క్ నిర్మాణం చేశాం. కల్లూరులో మినీస్టేడియం, తల్లాడ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు రహదారుల అభివృద్ధి నియోజకవర్గం పరిధిలోని 1000 కోట్ల రూపాయలతో అనేక రకాల అభివృద్ధి పనులు చేసాము. సత్తుపల్లి నియోజకవర్గంలో 80 శాతం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాం. నియోజకవర్గంలో ఉన్న పోడు రైతులకు ఏ విధమైన న్యాయం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న పోడు రైతులకు దాదాపు అందరికీ పోడు భూములకు పట్టాలిచ్చాము. రైతుబంధు కూడా తీసుకుంటు న్నారు. ఫారెస్ట్ అధికారులతో ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులందరి నీ సమన్వయ పరిచి వారి మీద పెట్టిన అక్రమ కేసులను తీసి వేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**మనం** : విద్యా రంగం అభివృద్ధికి ప్రధానంగా ఏయే చర్యలు తీసుకున్నారు?

**సండ్ర** : విద్యారం గపరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై దృష్టి పెట్టడం జరిగింది. మన ఊరు మన బడి కింద పాఠశాలను అభివృద్ధి చేశాము. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహకారంతో వారి అమ్మగారి పేరుతో కందుకూరులో జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. నిరుద్యోగ యువత కోసం లైబ్రరీ నిర్మాణం చేస్తున్నాము. కల్లూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ఏర్పాటు చేయడం జరిగింది.

**మనం** : కరువు మండలమైన వేంసూరులో మీరు చేసిన అభివృద్ధి?

**సండ్ర** : ఎన్టీఆర్ బేతుపల్లి కాలువను రీ మోడివేషన్ చేయించి 56 చెరువులను నింపే విధంగా ఏర్పాటు చేశాము. భూగర్భ జలాలు పెంచి పూర్తిస్థాయిలో వ్యవసాయ ఆధారిత పంటల ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరిగింది.

**మనం** : వ్యవసాయ ప్రాంతమైన సత్తుపల్లిలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏమైనా నెలకొల్పారా?

**సండ్ర** : వేంసూరు మండలం, కల్లూరు గూడెం గ్రామ పరిధిలో పామాయిల్ రైతులకు అనుకూలంగా పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం స్థల సేకరణ చేశాం.

**మనం** : సాగర్ జలాలపై ఆధారపడకుండా సాగునీటి వనరుల కల్పనకు శాశ్వత పరిష్కారం ఏమైనా చేశా?

**సండ్ర** : రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసి కాలువల ద్వారా వ్యవసాయానికి నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాము. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సాగర్ నీటిపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. నియోజకవర్గంలో చెరువులు ఎక్కువగా ఉన్నాయి. వాటిని సీతారామ నీటితో నింపితే రెండు పంటలు పండుతాయి. ప్రాజెక్టు పనులు చివరి దశలో ఉన్నాయి.

**మనం** : కల్లూరు, తల్లాడ మండల కేంద్రాలను మున్సిపాలిటీలుగా చేసే ఆలోచన ఉందా..?

**సండ్ర** : కల్లూరు పంచాయతీని మున్సిపాలిటీగా చేయడానికి అవకాశాలు ఉన్నాయి. తల్లాడ ప్రజలు మునిసిపాలిటీ కావాలని కోరుకోవడం లేదు. రెండు చోట్ల కూడా ప్రజాభిప్రాయం మేరకు మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**మనం** : సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం?

**సండ్ర** : పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించండి అందుబాటులో ఉండే ఎమ్మెల్యేని గెలిపించండి. తద్వారా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరుతున్నాను. ఈ 15 ఏళ్లూనూ జనంలోనే ఉన్నాను. ఎవ్వరిపైనే అక్రమ కేసులు బనాయించలేదు. ప్రశాంత వాతావరణం నెలకొల్పాను. అందుకే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరుతున్నాను.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్



ఖమ్మం, అక్టోబర్ 31, (మనం బ్యూరో): స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మంగళవారం నాడు ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధృవీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డా. సరిత, డా. సదానందం, మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

## సొసైటీలో యధా స్థానం కల్పించకపోతే ఎన్నికలు బహిష్కరణ

- దళారుల అండతో సొసైటీ నుంచి తొలగించారు
- అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలి
- తహసిల్దార్‌కు మత్స్యకారుల వినతి



కారేపల్లి, అక్టోబర్ 31, (మనంన్యూస్): చెరువునే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమను అన్యాయంగా కొంతమంది దళారులు సొసైటీ నుంచి తొలగించారని, తిరిగి యధాస్థానంలో తమను నియమించాలని కోరుతూ మంగళవారం గేటు కారేపల్లి, రామకృష్ణాపురం మత్స్యకారులు మండల తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ సభ్యులు పిట్టల సత్యనారాయణ మాట్లాడుతూ గేటు కారేపల్లి, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు సుమారు 200 ఎకరాల విస్తీర్ణం కలిగిన గేటుకారేపల్లి పెద్ద చెరువు, పలు కుంటలలో 86 మంది ఏళ్ళ తరబడి సొసైటీ సభ్యులుగా కొనసాగుతున్నామన్నారు. సుమారు గత ఐదేళ్ల క్రితం వరకు కొనసాగిన తమను కొంతమంది దళారులు ప్రవేశించి అర్ధాంతరంగా సొసైటీ సభ్యులుగా తొలగించి అర్హత లేని వారిని సొసైటీలో సభ్యులను చేశారన్నారు. మత్స్యకారుల జీవనాధారం చెరువులే అని అటువంటి వాటిలో దళారుల ప్రమేయంతో మత్స్యకారుల జీవనాధారం కోల్పోతున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నామని అయినా స్పందించలేదన్నారు. ప్రస్తుతం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశామని తమ సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. అకారణంగా తమను సొసైటీ సభ్యులుగా తొలగించిన వారిపై చర్యలు తీసుకొని తక్షణమే తమను సొసైటీ సభ్యులుగా నియమించే వరకు ఊరుకునేది లేదని, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ స్పందించి తమను సొసైటీ సభ్యులుగా నియామకం చేపట్టాలని కోరారు. కాగా కారేపల్లి, పేరుపల్లి మత్స్యకారులు ఈ సమస్యకు మద్దతిస్తున్నామని, సమస్య పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఆడప వీరయ్య, రెడ్డబోయిన పెద్ద వెంకన్న, పిట్టల వెంకటేశ్వర్లు, రెడ్డి బోయిన చిన్న వెంకన్న, రామకోటి, తురక నారాయణ, గణపరపు లక్ష్మినారాయణ, పేర్ని వెంకటేశ్వర్లు, కారేపల్లి, పేరుపల్లి సొసైటీ అధ్యక్షులు తురక సాంబయ్య, బుడిగ సత్యనారాయణ, రెడ్డి బోయిన కొండయ్య తురక రవి, దడిదల జనార్ధన్, తురక కోటి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

- ఏర్పాట్లు పూర్తి : ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు టౌన్, అక్టోబర్ 31, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండల కేంద్రంలో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్య సభ సభ్యులు బండి పార్థ సారధి రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుతో కల్సి పరిశీలించారు. నవంబర్ 1న బుధవారం జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని, దాదాపు డెబ్బై వేల మంది ఈ సభకు హాజరు కానున్నట్లు సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. తెలంగాణ ఉద్యమ గాయని మధు ప్రియ చేసాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరానున్నారని అన్నారు. ఈ సభ పూర్తిస్థాయిలో విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స. స. మండల కన్వీనర్ డా, లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటంనేని వేంకటేశ్వర రావు, సొసైటీ చైర్మన్ కీసర వేంకటేశ్వర రెడ్డి, జెడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, కమ్లి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకండి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకోప్పు ప్రసాద్, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాస రావు, మేకల కృష్ణ, దేవరపల్లి భాస్కరరావు, సర్పంచులు గంగవరపు శ్రీనివాసరావు, బైరెడ్డి నరసింహా రెడ్డి, శీలం సత్యనారాయణ రెడ్డి, గోల్లమందల ప్రసాద్, నాయకులు ఆలయ డైరెక్టర్లు అజ్మీర జమలయ్య, రాచమళ్ళ నాగేశ్వర రావు, భానోత్ బాలు, పాలడుగు శంకర్ రావు, సోషల్ మీడియా ప్రతినిధులు కిరణ్, ఏనుగుల అంజి, ఇర్ఫాన్, సలీం, మంచాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ఇందిరాగాంధీ



కారేపల్లి, అక్టోబర్ 31, (మనంన్యూస్): భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలు పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు చేపట్టిన ఇందిరాగాంధీ పాలన సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. ఎన్ని పాలక ప్రభుత్వాలు మారిన నేటికీ ఇందిరాగాంధీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలే అవుతున్నాయన్నారు. గిరిజనులు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో అభివృద్ధి చెందుతున్నారు అంటే వారికి ఇందిరాగాంధీ అందజేసిన రిజర్వేషన్ల ఫలితాలతోనే సాధ్యమవుతుందన్నారు. బ్యాంకులజాతీయం, రాజాభరణాల రద్దు లాంటి అనేక సాసోపేతమైన నిర్ణయాలతో పరిపాలన విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఇందిరాగాంధీ నిలిచిపోతారన్నారు. గిరిజనుల కోసం రమణి బాయి చేసిన కృషిని వివరించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు దేశాన్ని తిరగమనంలోకి నడిపించారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరికీ ఇందిరమ్మ సంక్షేమ పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల ఎస్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి వీర ప్రతాప్, టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాసరావు, నాయకులు సురేందర్ మనియార్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తాజుద్దీన్, సంగు నాగయ్య, అజ్మీర నరేష్, షేక్ మజీద్ పాషా, గడ్డం వెంకటేశ్వర్లు, మద్దెబోయిన మల్లేష్, నవీన్, పుష్ప, గురువయ్య, హంకి తదితులు పాల్గొన్నారు.

## నేడు తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం



ఖమ్మం, అక్టోబర్ 31, (మనం న్యూస్): ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ రోడ్డులో ఉన్న ఒయాసిస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుందని, దీనిని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టి విక్రమార్క, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చింది కాబట్టి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకురావడం కోసం ఈ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో డాక్టర్ కె.వి కృష్ణారావు, డాక్టర్ గోపగాని శంకర్రావు, గుంతేటి వీరభద్రం, అర్వపల్లి విద్యాసాగర్, భూక్యా రాంబాబు నాయక్, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్, తురాబ్, మేకల రామారావు, బచ్చల పద్మాచారి, దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లా అదే తడబాటు.. పాక్ ముందు ఈజీ టార్గెట్



ప్రపంచకప్లో వరుస పరాజయాలు ఎదురవుతున్నా బంగ్లాదేశ్ ఆటతీరు మారడం లేదు. కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా పాకిస్తాన్తో జరుగుతున్న మ్యాచ్లో బంగ్లాదేశ్ బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. టాపార్డర్ వైఫల్యంతో ఆ జట్టు.. 45.1 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా జట్టులో మహ్మదుల్లా (70 బంతుల్లో 56, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్ కాగా లిటన్ దాస్ (45), కెప్టెన్ షకిబ్ అల్ హసన్ (43)లు ఫర్వాలేదనిపించారు. పాక్ పేసర్లలో అఫ్రిది, మహ్మద్ వసీం జూనియర్లు తలా మూడు వికెట్లు పడగొట్టారు.

ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్కు వచ్చిన బంగ్లాదేశ్కు ఆదిలోనే వరుస షాకులు తాకాయి. తొలి ఓవర్లోనే బంగ్లా ఓపెనర్ తాంజిద్ హసన్ పరుగులేమీ చేయకుండానే షహీన్ షా అఫ్రిది బౌలింగ్లో ఔటవడంతో బంగ్లా వికెట్ల పతనం మొదలైంది. అఫ్రిది అదే ఊపులో తన తర్వాత ఓవర్లో నజ్ముల్ శాంతో (4)ను పెవిలియన్కు పంపాడు. హరీస్ రాఫ్ ఆరో ఓవర్లో ఆఖరి బంతికి ముష్ఫికర్ రహీమ్ (5)ను ఔట్ చేశాడు. 23 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన బంగ్లాదేశ్ను మహ్మదుల్లా, లిటన్ దాస్లు ఆదుకున్నారు. ఈ ఇరువురూ నాలుగో వికెట్కు 79 పరుగులు జోడించారు. ఈ జోడీని ఇఫ్తికార్ విడదీసి బంగ్లాను కుదురుకోనీయకుండా చేశాడు. ఝలిటన్ దాస్ నిష్క్రమణ తర్వాత వచ్చిన కెప్టెన్ షకిబ్ అల్ హసన్తో కలిసి మహ్మదుల్లా ఐదో వికెట్కు 28 పరుగులు జత చేశాడు. అయితే అర్థ సెంచరీ తర్వాత మహ్మదుల్లాను షహీన్ అఫ్రిది బౌల్ చేయడంతో బంగ్లా కష్టాలు రెట్టింపయ్యాయి. తౌహిద్ హృదయ్ (7) కూడా విఫలమయ్యాడు. ఆఖర్లో మెహిది హసన్ మిరాజ్ (30 బంతుల్లో 25, 1 ఫోర్, 1 సిక్స్) మెరుపులతో బంగ్లా 200 మార్కు దాటింది. షకిబ్ - మెహిది హసన్లు ఏడో వికెట్కు 48 బంతుల్లో 45 పరుగులు జోడించారు.

పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్.. ప్రపంచకప్ సెమీస్ రేసు నుంచి తప్పుకున్నా 2025లో జరుగబోయే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో క్వాలిఫై కావాలంటే ఈ మ్యాచ్తో పాటు తర్వాత ఆడబోయే రెండింటిలోనూ గెలిచి పాయింట్ల పట్టికలో టాప్-8లో చేరాల్సి ఉంటుంది. ఈ టోర్నీకి ఆతిథ్యమిచ్చే పాకిస్తాన్తో పాటు ప్రస్తుత ప్రపంచకప్ పాయింట్ల పట్టికలో టాప్-7 జట్లు మాత్రమే ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధిస్తాయని ఐసీసీ ఇటీవలే ఓ ప్రకటన వెల్లడించిన విషయం తెలిసిందే. మరి బంగ్లా బ్యాటర్లు విఫలమైన చోట బౌలర్లు అయినా ఆ జట్టు కలను నెరవేరుస్తారేమో చూడాలి.

## సచిన్కు మరో గౌరవం.. వాంఖెడేలో నిలువెత్తు విగ్రహం..



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్కు మరో అరుదైన గౌరవం దక్కనుంది. తనకు ఎంతో ఇష్టమైన, తన కెరీర్లో ఎన్నో మధుర జ్ఞాపకాలను ఇచ్చిన ముంబైలోని వాంఖడే స్టేడియంలో మాస్టర్ బ్లాస్టర్ నిలువెత్తు విగ్రహాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠించింది. ఈ విగ్రహాన్ని బుధవారం (నవంబర్ 01న) ఆవిష్కరించ నున్నారు. సచిన్తోపాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బీసీసీఐ సెక్రటరీ జై షా, ట్రెజరర్ ఆషిష్ షెలార్ లతో పాటు ముంబై క్రికెట్ అసోసి యేషన్ (ఎంసీఎ) ప్రతినిధులు హాజరు కానున్నారు. వాంఖడే స్టేడియంలో సచిన్ టెండూల్కర్ స్టాండ్కు ఆనుకుని ఉండే ఈ విగ్రహాన్ని ఎంసీఎ ఈ ఏడాది లిటిల్ మాస్టర్ 50వ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి పూనుకుంది. సచిన్ 50వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంలో వాంఖడేతో అతడికున్న అనుబం ధానికి తోడు భారత క్రికెట్కు ఈ దిగ్గజం చేసిన సేవలకు గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు ఎంసీఎ గతంలోనే తెలిపింది. వాస్తవానికి వన్డే వరల్ కప్లో భాగంగా ముంబైలో జరిగిన తొలి మ్యాచ్ నాటికే ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలనుకున్నా పెండింగ్ పనుల కారణంగా అది వాయిదా పడింది. ప్రస్తుతం విగ్రహానికి సంబంధించిన పనులన్నీ పూర్తయిన నేపథ్యంలో బుధవారం విగ్రహావిష్కరణ ఉంటుందని ఎంసీఎ తెలిపింది. కాగా వన్డే వరల్ కప్లో భాగంగా శ్రీలంకతో మ్యాచ్ ఆడేందుకు ఇదివరకే ముంబై చేరుకుని వాంఖడేలో ప్రాక్టీస్ చేస్తున్న భారత క్రికెటర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశముంది. అహ్మద్నగర్కు చెందిన ప్రమోద్ కాంబ్లీ ఈ విగ్రహాన్ని సచిన్ లెగసీకి నివాళిగా తీర్చిదిద్దినట్టు చెప్పాడు. కాగా సచిన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ నుంచి తప్పుకున్న సుమారు పదేండ్ల తర్వాత ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. 2013లో సచిన్.. వెస్టిండీస్తో రెండు టెస్టుల సిరీస్లో భాగంగా నవంబర్ 14న ఆఖరి టెస్టు ఆడారు.

## అతని ఇలా ఆడటం టీంకు అవసరం.. కితాబిచ్చిన మాజీ పేసర్!



వరల్డ్ కప్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న టీమిండియాపై నలువైపుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా న్యూజిల్యాండ్, ఇంగ్లండ్ రూపంలో రెండు బలమైన జట్లను ఎదుర్కొన్న భారత్ అద్భుతమైన విజయాలు నమోదు చేసింది. హార్దిక్ పాండ్యా వంటి కీలక ప్లేయర్ దూరమైనా కూడా భారత్ చెలరేగింది. ఈ రెండు మ్యాచుల్లో కూడా భారత్కు కెప్టెన్ రోహిత్ శర్మ మంచి ఆరంభాలు అందించాడు. ముఖ్యంగా ఇంగ్లప్ప అతను ఆడిన 87 పరుగుల ఇన్నింగ్స్.. మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసిందనే చెప్పాలి. రోహిత్, కేఎల్ రాహుల్ మధ్య భాగస్వామ్యం ఈ మ్యాచులో భారత్ స్కోరు 229 పరుగులు చేరడంలో కీలక పాత్ర పోషించింది. కేవలం ఈ మ్యాచుల్లోనే కాదు.. వరల్ కప్ ఆరంభమైనప్పటి నుంచి ఒక్క ఆసీస్తో మ్యాచ్ మినహా మిగతా మ్యాచుల్లో రోహిత్ అదరగొట్టాడు. తొలి పవర్ప్లేలో భారత్కు అవసరమైన ధనాధన్ షాట్లు ఆడి, మంచి పాజిటివ్ ఓపెనింగ్స్ అందించాడు. దీంతో ఆ తర్వాత వచ్చే బ్యాటర్లపై ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందనే చెప్పాలి. రోహిత్ ఇలా రాణించడం ఈ వరల్ కప్లో భారత్కు చాలా ముఖ్యమని మాజీ పేసర్ శ్రీశాంత్ అన్నాడు. ఇంగ్లండ్పై రోహిత్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడిన అతను.. 'ఇండియా చాలా చిన్న టోటల్ మాత్రమే చేయగలిగింది. కానీ దానిలో కూడా రోహిత్ చేసిన 87 పరుగులు చాలా చాలా ఇంపార్టెంట్. తను చాలా అద్భుతంగా ఆడాడు. రోహిత్ ఇదే తరహాలో మంచి ఇంటెంట్తో పరుగులు చేయడం భారత్కు చాలా అవసరం' అని శ్రీశాంత్ చెప్పుకొచ్చాడు. 'మనం అద్భుతంగా ఆడి, జట్టు ఓడితే ప్రయోజనం ఉండదు. టీం గెలవడం ముఖ్యం. కొంత మంది ఇలా రికార్డుల కోసం పరిగెడుతూ ఉంటారు. కానీ చివరకు విజయమే ముఖ్యమని తెలుసుకోవాలి. మన టీంలో ఒక ప్లేయర్ మన కన్నా బాగా ఆడుతున్నాడంటే.. అది జట్టుకు మంచిదే కదా' అని పేర్కొన్నాడు.

## నిప్పులు చెరిగిన షాహీన్ అఫ్రిది.. కుప్పకూలిన బంగ్లాదేశ్!



వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా బంగ్లా దేశ్తో జరుగుతున్న మ్యాచ్లో పాకిస్థాన్ బౌలర్లు దుమ్మురేపారు. షాహీన్ అఫ్రిది (3/23), మహమ్మద్ వసీమ్ (3/31) నిప్పులు చెరగడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 45.1 ఓవర్లలో 204 పరుగులకు కుప్పకూలింది. మహ్మదుల్లా(70 బంతుల్లో 6 ఫోర్లు, సిక్సో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. లిటన్ దాస్(64 బంతుల్లో 6 ఫోర్లతో 45), షకీబ్ అల్ హసన్(64 బంతుల్లో 4 ఫోర్లతో 43) పర్వాలే దనిపించారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, మహమ్మద్ వసీమ్ మూడేసి వికెట్లు తీయగా.. ఇఫ్తికర్ అహ్మద్, ఉసామా మిర్ తలో వికెట్ తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన బంగ్లాదేశ్కు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. షాహీన్ అఫ్రిది వేసిన ఫస్ట్ ఓవర్లోనే బంగ్లా ఓపెనర్ తన్జిత్ హసన్(0) వికెట్ల ముందు దొరికిపోయాడు. దాంతో బంగ్లాదేశ్ ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. తన మరుసటి ఓవర్లో నజ్ముల్ హోస్సెన్ షాంటో(4)ను షాహీన్ అఫ్రిది క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. ముష్ఫికర్ రహీమ్(5)ను హ్యారీస్ రాఫ్ ఔట్ చేయడంతో బంగ్లాదేశ్ పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో లిటన్ దాస్, మహ్మదుల్లా జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్కు 79 పరుగులు జోడించిన అనంతరం లిటన్ దాస్ను ఇఫ్తికర్ అహ్మద్ ఔట్ చేశాడు. దాంతో అతను హాఫ్ సెంచరీ చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడు. ఆ కొద్ది సేపటికే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న మహ్మదుల్లాను షాహీన్ అఫ్రిది క్లీన్ బౌల్ చేయడంతో బంగ్లాదేశ్ పతనం మొదలైంది. టౌహిడ్ హృదయ్ను ఉసామా మిర్ ఔట్ చేయగా.. హాఫ్ సెంచరీకి చేరువైన షకీబ్ అల్ హసన్(43) హ్యారీస్ రాఫ్ పెవిలియన్ చేర్చాడు. మెహ్దీ హసన్ మిరాజ్(25) విలువైన పరుగులు చేయడంతో బంగ్లాదేశ్ 200 పరుగుల మార్కును చేరుకోగలిగింది. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్లను మహ్మద్ వసీమ్ ఔట్ చేసి బంగ్లా ఇన్నింగ్స్కు తెరదించాడు.

## ఇళయరాజా బయోపిక్లో ధనుష్.. క్రేజీ టాక్లో నిజమెంత..?



కోలీవుడ్ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోల్లో ఒకరు ధనుష్. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి టైటిల్ రోల్ పోషిస్తున్న కెప్టెన్ మిల్లర్. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమాతోపాటు ధనుష్ కథనందిస్తూ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న చిత్రం డి 50. మరోవైపు శేఖర్ కమ్ముల డైరెక్షన్లో డి 51కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చే శాడు. ఓ వైపు వరుస సిని మాలతో తీరిక లేకుండా ఉన్న ధనుష్కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి అభిమానులు, మూవీ లవర్సును ఖుషీ చేస్తోంది. ధనుష్ మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా బయోపిక్లో నటించబోతున్నారన్న న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్గా మారింది. 2024లో ఈ సినిమా సెట్స్పైకి వెళ్లనుందని, 2025లో థియేటర్లలో సందడి చేయనుందని నెట్టింట న్యూస్ హల్ చల్ చేస్తోంది. కనెక్ట్ మీడియా ఈ సినిమాను తెరకెక్కించనుందట. అయితే దీనిపై ధనుష్ నుంచి కానీ, ఇళయరాజా కాంపౌండ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరి రానున్న రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడా లంటున్నారు సినీ జనాలు. అరుణ్ మథేశ్వరన్ డైరెక్షన్లో నటిస్తున్న కెప్టెన్ మిల్లర్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతోంది. ఈ మూవీలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కెప్టెన్ మిల్లర్ లుక్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. కెప్టెన్ మిల్లర్ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది.

## ఇటలీలో మొదలైన వరుణ్-లావణ్య పెళ్లి సందడి



టాలీవుడ్ స్టార్స్ వరుణ్ తేజ్ కొణిదెల, లావణ్య త్రిపాఠి మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. నేడు (నవంబర్ 1) ఇటలీలోని టస్కనీలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరగ నుంది. ఇందు కోసం అల్లు, మెగా కుటుంబాలు ఇప్పటికే ఇటలీ చేరుకున్నాయి. పెళ్లి సంబరాలను కూడా మొదలు పెట్టేశారు. పెళ్లి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి కాక్టేల్ పార్టీని నిర్వహించారు. ఈ పార్టీలో చిరంజీవి - సురేఖ దంపతులతోపాటు రామ్చరణ్-ఉపాసన, అల్లు అర్జున్-స్నేహా రెడ్డి తదితరులు పాల్గొని సందడి చేశారు. ఇక ఈ పార్టీలో పెళ్లి కూతురు లావణ్య వైట్ డ్రెస్లో మెరిసిపోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇక 1వ తేదీన కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహ బంధంతో ఒక్కటి కానున్నారు. వీరి వివాహానికి ఇండస్ట్రీలోని పలువురు ప్రము ఖులు, అత్యంత సన్నిహితులు హాజరు కానున్నారు. అనంతరం నవంబర్ 5వ తేదీన మాదాపూర్లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్లో వీరి వివాహ రిసెప్షన్ జరగనుంది. ఇక వీరి వెడ్డింగ్ కార్డ్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్నేళ్ల క్రితం వచ్చిన మిస్టర్ సినిమాలో తొలిసారి వరుణ్, లావణ్యలు కలిసి నటించారు. ఈ సినిమాతోనే వీరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఆ మరుసటి ఏడాది అంతరిక్షం సినిమాలో మరోసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఇక అప్పటి నుంచి వీళ్ల స్నేహం కాస్త ప్రేమగా మారిందని తెలుస్తుంది. కాగా ఎంతో కాలంగా వీరిద్దరూ వాళ్ల ప్రేమను గోప్యంగానే ఉంచుతూ వచ్చారు. వీళ్ల రిలేషన్ పై ఎన్ని వార్తలు వచ్చిన వీరిద్దరూ ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. చివరికి కుటుంబ సభ్యుల అంగీకారంతో ఇలా డెస్టినేషన్ వెడ్డింగ్తో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

మనం సినిమా
manamcinema

## దేవర మూవీలో జాన్వీ కపూర్ క్యారెక్టర్ నెగెటివ్ రోల్..!

జాన్వీ కపూర్ కెరీర్లో ఎక్కువగా సక్సెస్లు లేకపోయినా కథాంశాల ఎంపికలో ఆమె అభిరుచి బాగుంటుందని చెబుతారు. ఐదేళ్ల కెరీర్లో వినూత్న చిత్రాల్లో భాగమైంది భామ. 'దేవర' చిత్రంతో ఆమె తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. కొన్ని మాసాల క్రితం విడుదల చేసిన జాన్వీకపూర్ ఫస్టుక్ పోస్టర్ అందరిలో ఆసక్తిని పెంచింది. తాజా సమాచారం ప్రకారం కథాగమనంలో జాన్వీకపూర్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, రెండు భిన్న పార్శ్వాలు కలిగిన క్యారెక్టర్లో ఆమె కనిపిస్తుందని చెబుతున్నారు. సినిమా ద్వితీయార్థంలో జాన్వీకపూర్ పాత్ర నెగెటివ్ షేడ్స్తో సాగుతుందని, ఆమె అలా ఎందుకు మారాల్సి వచ్చిందనే అంశం కథలో కీలకంగా ఉంటుందని అంటున్నారు. తన క్యారెక్టర్లోని సర్ప్రైజింగ్ ఎలిమెంట్స్ నచ్చడం వల్లే జాన్వీకపూర్ ఈ సినిమాకు అంగీకరించిందని, దక్షిణాదిలో తన కెరీర్కు శుభారంభాన్నిచ్చే చిత్రమవుతుందనే ధీమాతో ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇటీవలే గోవాలో కీలక షెడ్యూల్ను పూర్తి చేసుకుంది. త్వరలో కర్ణాటకలో కొత్త షెడ్యూల్కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.